మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
TGBIL/25/A0512
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం
18 నవంబర్ 2026
పేజీలు : 6
@mvaartanews
www.mivaartanews.com

8 వ ఖేలో ఇండియా యూత్ గేమ్స్ కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి.

- జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్.

- క్రీడల నిర్వహణ పనులు వేగంగా పూర్తి చేయాలి.

ఖమ్మం నవంబర్ 17 మీ వార్త ప్రతినిధి: 8 వ ఖేలో ఇండియా యూత్ గేమ్స్ కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ అన్నారు. మంగళవారం కలెక్టర్, ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ లతో కలిసి సర్దార్ పటేల్ స్టేడియంలో క్రీడల నిర్వహణ ఏర్పాట్లపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి, అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, క్రీడల నిర్వహణ విజయవంతానికి చేపట్టే పనులు నాణ్యతలో రాజీ లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. రూ. 3.12 కోట్ల వ్యయంతో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనుల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనుమతులు మంజూరై, ఒప్పందం పూర్తయిన పనుల్లో కొత్తగా నిర్మించిన సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్‌కు కావాల్సిన లైటింగ్ సదుపాయాల ఏర్పాటు చేయాలన్నారు. సింథటిక్ ట్రాక్‌కు అదనపు మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా చైన్ లింక్ మెష్ ఏర్పాటు, ప్రహరీ గోడ నిర్మాణం, ఇంటర్‌లాకింగ్ కాంక్రీట్ బ్లాక్ పేవ్‌మెంట్ల నిర్మాణం, అల్యూమినియం స్తంభాలతో హ్యామర్ త్రో కేజ్ ఏర్పాటు, స్టేడియం గేటు, ఆర్చ్ నిర్మాణం మరుగుదొడ్ల మరమ్మతులు,





పెయింటింగ్, టైల్స్ మొదలైన వసతుల కల్పన పనులు చేయాలన్నారు.
క్రీడాకారులకు, సందర్శకులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రధాన భవనం ప్రవేశ ద్వారం నుండి మెయిన్ గేట్ వరకు బీటీ రోడ్డు నిర్మాణం, ప్రధాన భవనంలోని అథ్లెట్లు, కార్యాలయ గదులకు పెయింటింగ్, తలుపులు, కిటికీల అమరిక, ఎలక్ట్రికల్ మరమ్మతులు, వాకింగ్ ట్రాక్ లెవలింగ్, నేమ్ బోర్డుల ఏర్పాటు, సీటింగ్ గ్యాలరీల వద్ద టెంపైల్ కోనికల్ స్ట్రక్చర్ షేడ్ ఏర్పాటు, ప్రధాన భవనంలోని అథ్లెట్, ఆఫీస్ టాయిలెట్ల మరమ్మతులు, గీజర్ల ఏర్పాటు, పార్కింగ్ ప్రాంతంలో చిప్స్ వేయడం, స్టేడియం ప్రాంగణంలో వీధి దీపాల ఏర్పాటు, ఓపెన్ వెల్ సబ్‌మెర్సిబుల్ మోటార్ ఏర్పాటు, సంప్ నుండి నీటి ట్యాంకులకు కనెక్షన్ల కల్పన, పీజీ కళాశాల మైదానం శుభ్రపరచడం, చదును చేయడం, నిరుపయోగ వాహనాల తరలింపు, టేబుల్ టెన్నిస్ కోర్టు పక్కన సీసీ డ్రైన్ నిర్మాణం, ప్రధాన భవనం పక్కనున్న 2 గ్యాలరీలకు పెయింటింగ్, ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకుకు ఆర్టిస్టిక్ గ్రాఫిక్ పెయింటింగ్, స్విమ్మింగ్ పూల్ గదులు, ఇతర చిన్న తరహా మరమ్మతులకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఖేలో ఇండియా క్రీడల సమయానికి ముందుగానే పనులన్నీ నాణ్యతతో పూర్తి చేసి, క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ టి. సునీల్ కుమార్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, హార్టికల్చర్ అధికారిణి అనితశ్రీ, డిఇ నాగజ్యోతి, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ జయచందర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ నెలవారి సీజన్ టికెట్లపై ప్రత్యేక రాయితీలు

- దూర పరిమితి లేకుండా(మంత్లీ సీజన్ టికెట్లు) ఎం ఎస్ టి టికెట్లు.

సత్తుపల్లి నవంబర్ 17 మీ వార్త అర్ సి: బస్సుల్లో రాయితీలు, అదనపు వ్యాలిడిటీ సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ సత్తుపల్లి డిపో పరిధిలో నెలవారి సీజన్ టికెట్ (ఎం ఎస్ టి) ప్రయాణికులకు పలు ప్రత్యేక రాయితీలు, సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిత్యం ఆర్టీసీ బస్సులలో ప్రయాణించే ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారులు ఈ అవకాశాలను సద్వినియం చేసుకోవాలని ఆయన సూచించారు. దూర పరిమితి లేకుండా(ఎంత దూరానికి అయినా) ఎం ఎస్ టి టికెట్లు జారీ చేయనున్నట్లు ఆయన వివరించారు. పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్, డీలక్స్



బస్సులలో ప్రయాణించే ప్రయాణికులు ఈసౌకర్యంను వినియోగించు కోవచ్చును అని ఆయన అన్నారు. పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్ లకు సీజన్ టికెట్ తీసుకున్న వారు కాంబినేషన్ టికెట్ పై డీలక్స్ బస్సులలో ప్రయాణించవచ్చును అన్నారు. ఏదైనా మంత్లీ సీజన్ టికెట్ ఉన్నవారు సూపర్ లగ్జరీ ఆపై బస్సులలో 10% రాయితీతో పాటు.. రెండు నెలల పాస్ పై అదనంగా ఐదు రోజులు,మూడు నెలల పాస్ పై అదనంగా పది రోజులు వ్యాలిడిటీ కల్పిస్తున్నట్లు ఆయన వివరించారు. మహిళ ప్రయాణికులు 15 రోజుల చార్జీతో 30 రోజులు ప్రయాణించే విధంగా ఎం ఎస్ టి టికెట్లు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఏదైనా నెలవారి సీజన్ టికెట్ కలిగి ఉన్న ప్రయాణికులు సిటీలో ఆదివారం ఉచిత ప్రయాణం చేయవచ్చును అని అన్నారు. కావున ప్రయాణికులు ఆర్టీసీ సంస్థ ప్రవేశపెట్టిన ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి అని ఆయన ఈ సందర్భంగా ప్రయాణికులను కోరారు.

చర్లలో ఘనంగా గోపాష్టమి వేడుకలు.

- గోమాతను కాపాడే బాధ్యత ప్రతి హిందువుపై ఉంది -- వోరుగంటి సురేష్ కుమార్.

చర్ల నవంబర్ 17 మీ వార్త ప్రతినిధి: చర్ల మండల కేంద్రంలో గోపాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో చర్ల పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ ఆలయ ప్రాంగణంలో మంగళవారం గోపూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా గోవుకు ప్రత్యేక పూజలు చేసి, పూలతో అలంకరించి భక్తులు భక్తి ప్రపత్తులతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర మందిర అర్చక పురోహిత్ సహ ప్రముఖ్ వోరుగంటి సురేష్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణ భగవానుడు తొలిసారిగా గోవులను మేపడానికి వెళ్లిన పవిత్రమైన రోజును గోపాష్టమిగా జరుపుకుంటారని వివరించారు. హిందూ సంప్రదాయంలో గోవుకు ఎంతో విశిష్టమైన స్థానం ఉందని, గోవు సకల దేవతలకు నిలయమని పేర్కొన్నారు. గోవు ద్వారా లభించే పంచగవ్యాల ప్రాముఖ్యతను, ఆధ్యాత్మికంగా వాటికి ఉన్న విశిష్టతను వివరించారు. గోవులను సంరక్షించడం ప్రతి హిందువు బాధ్యతగా భావించాలని ఆయన పిలుపునిచ్చారు. గోవుల రక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, గోవుల అక్రమ రవాణా, వధను అరికట్టేందుకు ప్రభుత్వాలు గోరక్షణ చట్టాలను కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం విభాగ్ సంఘటన కార్యదర్శి గడిదేశి వెంకటేశ్వర్లు, చర్ల ప్రఖండ విశ్వహిందూ పరిషత్ కార్యదర్శి శివరాజ్ కిషోర్, ప్రఖండ ఉపాధ్యక్షులు ఇరసవడ్ల రాము, మీసాల భాస్కర శ్రీనివాస్, ప్రఖండ సహ కార్యదర్శి చెరుకూరి శ్రీకర్, బజరంగ్ దళ్ ప్రఖండ సహ సంయోజక్ గాదంశెట్టి ప్రదీప్, ప్రఖండ కార్యవర్గ సభ్యులు గోలీకార్ ప్రేమ్, వనవాసి కళ్యాణ పరిషత్ కార్యదర్శి జవ్వాది మురళి, వేములపల్లి ప్రవీణ్, దుర్గావాహిని ప్రఖండ సభ్యులు, ముత్యాలమ్మ ఆలయ అర్చకులు శర్మ, సహాయ అర్చకులు వెంకన్న పాల్గొన్నారు. అలాగే గ్రామస్తులు దగ్గుపల్లి వెంకటేశ్వర్లు, మామిడి రాము, నిఖిల్, శేఖర్, కొండబాబు తదితరులు, మహిళలు, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గోపూజ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తి వాతావరణంలో సాగిన ఈ వేడుకలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.





పాఠశాల విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు.



కరకగూడెం నవంబర్ 17 మీ వార్త ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న పాఠశాల విద్యార్థుల కంటి వైద్య శిబిరాలలో భాగంగా ఈరోజు కేజీబీవీ కరకగూడెం మరియు జడ్పీఎస్ఎస్ బట్టుపల్లి పాఠశాల విద్యార్థిని విద్యార్థులు సుమారు 412 మంది కి కంటి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగినది.ఈ వైద్య శిబిరంలో 18 మంది విద్యార్థినిలకు దృష్టి లోపం ఉన్నట్టు గుర్తించి వారికి కళ్ళజోళ్ళు అవసరమని నిర్ధారించడం జరిగినది. బట్టుపల్లి హైస్కూల్ నందు ఒక విద్యార్థికి ఒక కన్ను పూర్తిగా లేదని నిర్ధారించడం జరిగినది.. ఈ వైద్య శిబిరంలో ఆర్ బి ఎస్ కే మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం. తరుణ్, ఆప్తాల్మిక్ ఆఫీసర్ జి.సంజీవరావు ఫార్మసిస్ట్ సరస్వతి ఎంపిహెచ్డబ్ల్యు పుష్ప కేజీబీవీ ఇన్చార్జి సూపరింటెండెంట్ ఎండి నజీమా జడ్పీఎస్ఎస్ బట్టుపల్లి హెచ్ఎం మోహన్ రావు పాఠశాల ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.



ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స మార్కర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో వనసామారాధన.





ఖమ్మం నవంబర్ 17 మీ వార్త ప్రతినిధి: ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స మార్కర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో వనసామారాధన కార్యక్రమం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తంబూరి దయాకర్ రెడ్డి హాజరయ్యి నూతన కార్యవర్గము చేత ప్రమాణ స్వీకారం చేయించి వారికి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ నూతన కార్యవర్గం అధ్యక్షుడిగా పాషా, ఉపాధ్యక్షుడిగా భద్రం, కోశాధికారిగా ఆకుల సైదులు, కార్యదర్శిగా జానీ పాషా, ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య సమన్వయకర్తలుగా గౌరవ సలహాదారులు అదాలత్ నరేందర్, వెంపటి వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షుడు వెంపటి ఉపేందర్, నూనావత్ కిషన్ వ్యవహరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మార్కర్ అసోసియేషన్ సభ్యులు సుమారుగా ఒక 200 మంది హాజరై నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేసి వారి యొక్క ఐక్యతను చాటుకున్నారు. కార్యక్రమం అనంతరం భోజన ఏర్పాట్లు కూడా చేయడం జరిగింది.

నారాయణ పాఠశాల విద్యార్థి ఈ. వరుణ్ కు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో ద్వితీయ స్థానం.



ఖమ్మం నవంబర్ 17 మీ వార్త ప్రతినిధి: ఖమ్మం నారాయణ పాఠశాలో 9వ తరగతి చదువుతున్న ఈ. వరుణ్ రాష్ట్రస్థాయి పాఠశాల క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానం సాధించాడు.స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ స్టేట్ ఆధ్వర్యంలో 2026 నవంబర్ 10 నుంచి 12 వరకు హన్మకొండలో జే.ఎన్.ఎస్ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్-14 క్రీడా పోటీల్లో 4,100 మీటర్ల రిలే విభాగంలో పాల్గొని రెండవ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు.ఈ సందర్భంగా విద్యార్థి వరుణ్‌ను పాఠశాల ప్రిన్సిపాల్ జి.నవీన్ కుమార్ యాదవ్ అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, క్రమశిక్షణతో సాధన చేస్తే మరిన్ని విజయాలు సాధించవచ్చని తెలిపారు.విద్యార్థి విజయంపై పీఈటీలు చందు,పావని మరియు పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

సత్తుపల్లి ఏరియా ఉద్యోగులకు స్పోర్ట్స్ మెటీరియల్ ఏర్పాటు చేయాలి.



- జిఎం నీ కలిసిన ఐఎన్టీయూసీ నేత తీగల క్రాంతి కుమార్.

సత్తుపల్లి నవంబర్ 17 మీ వార్త టౌన్ రిపోర్టర్: సత్తుపల్లి ఏరియా ఉద్యోగులకు స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మెటీరియల్ ఏర్పాటు చేయాలని ఏరియా జనరల్ మేనేజర్ వెంకటాచారి ని కలిసిన ఐఎన్టీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి తీగల క్రాంతి కుమార్. తీగల క్రాంతికుమార్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ వార్షికోత్పత్తి లక్ష్యం లో సత్తుపల్లి ఏరియా నుండి అత్యధికంగా బొగ్గు ఉత్పత్తి రవాణా సాధించుటకు కృషి చేస్తున్న ఉద్యోగుల సంక్షేమానికి యాజమాన్యం కృషి చేయాలని కోరుతూ పి.వి.ఎన్ కాలనీ ఇండోర్ స్టేడియంలో అవసరమైన క్రీడా సామాగ్రి ఏర్పాటు మరియు ఏరియా పరిధిలో నిర్వహించే స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మెటీరియల్ క్రికెట్ కిట్లు , వాలీబాల్ కిట్లు , షటిల్ బ్యాట్లు నెట్ , బ్యాట్మింటన్ కిట్లు , ఫుట్ బాల్ కిట్లతో పాటు ఇతర ఇండోర్ అవుట్ డోర్ క్రీడా సామాగ్రి ఏర్పాటు చేసి ఉద్యోగుల సంక్షేమానికి యాజమాన్యం పూర్తి చేయాలని కోరారు. కొత్తగూడెం ఏరియా పరిధిలో కొనుగోలు చేసిన స్పోర్ట్స్ మెటీరియల్ సత్తుపల్లి కి కేటాయించాలని జనరల్ మేనేజర్ వెంకటాచారి ని కోరారు.జి.యం సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు పంపించి ఉద్యోగుల సంక్షేమానికి సింగరేణి యాజమాన్యం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని తెలిపారు అని తెలియజేశారు.

ఎర్రబోడులో ఇంకుడు గుంట పనులు ప్రారంభం

రహదారుల పైకి ఇంట్లో నీరు వదలొద్దు పంచాయతీ సర్పంచ్.



కారేపల్లి నవంబర్ 17 మీ వార్త ప్రతినిధి: గ్రామపంచాయతీలో ప్రజలు రహదారి మార్గాలపై ఇంటి వాడకం నీరు వదలొద్దని ప్రతి ఇంటిలో ఇంకుడు గుంట ఉండేలా చూడాలని ఎర్రగోడు గ్రామ సర్పంచ్ ఈసాల అలివేలు మంగ నాగేశ్వరరావు లు అన్నారు. ఎర్రబోడు గ్రామంలో వి బి జి రామ్ పథకం కింద 80 వేల రూపాయలతో మంజూరైన ఇంకుడు గుంట నిర్మాణ పనులు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఇళ్లలో ఇంకుడు గుంటలు ఉంటే భూగర్భ జలాలు అధికమై నీరు సమృద్ధిగా ఉంటుందన్నారు. ఇంటిని ఎలా పరిశుభ్రంగా ఉంచుతాము అదేవిధంగా గ్రామంలో రహదారులను కూడా అలాగే ఉంచాలన్నారు. వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ సహకారంతో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసేలా కృషి చేస్తున్నట్టు తెలిపారు. గ్రామపంచాయతీ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కడియాల రమాదేవి సుధాకర్ రాము భాస్కర్ రమేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాల సాధనకై కృషి చేయాలి విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించాలి: జిల్లా అకాడమిక్ అధికారి సభ్యులు.





కారేపల్లి నవంబర్ 17 మీ వార్త ప్రతినిధి: విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తూ ఉత్తమ ఫలితాలు సాధనకై ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి పెసర ప్రభాకర్ రెడ్డిజిల్లా ఎఫ్ ఎల్ ఎన్ సెల్ సభ్యులు శ్యామ్లాల్ ప్రవీణ్ మండల విద్యాశాఖ అధికారి జయరాజు అన్నారు. సింగరేణి మండలంలోజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలైన విశ్వనాథపల్లి, కోమట్ల గూడెం, పేరుపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పేరుపల్లి బసవపురం సీతారాంపురం ఉసిరికాయలపల్లి విశ్వనాథపల్లి కోమట్ల గూడెం పాఠశాలలను మంగళవారం సందర్శించారు. ఆయా పాఠశాలల్లో బోధనాభ్యసన ప్రక్రియల తీరు తెన్నులను, బోధన జరిగే విధానాన్ని, వర్క్ బుక్స్ కరెక్షన్, నోటుబుక్స్ కరెక్షన్, ఫౌండేషనల్ లిటరసీ న్యూమరసిలో రెమిడియేషన్, గ్రంథాలయం పీరియడ్ టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ వాడడం ద్వారా బోధన తదితర అన్ని అంశాలను పరిశీలించారు. అనంతరం ఆయా పాఠశాలల ఉపాధ్యాయులతో విద్యార్థుల ప్రగతిని చర్చిస్తూ తీసుకోవలసిన జాగ్రత్తలు పాఠశాల విద్యాభివృద్ధికి చేయాల్సిన పనులను అకాడమిక్ గైడెన్స్ రిజిస్టర్ లో నమోదు చేస్తూ సమీక్షించారు. పాఠశాలలకు విద్యార్థుల హాజరు శాతం అధికంగా ఉండేలా చూడాలని సూచించారు.

గ్రామపంచాయతీ అభివృద్ధి లక్ష్యం మౌలిక వసతుల కల్పనకు కృషి: మట్ల గూడెం గ్రామ సర్పంచ్.





కారేపల్లి నవంబర్ 17 మీ వార్త ప్రతినిధి: గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రధాన లక్ష్యమని పంచాయతీలో మౌలిక వసతుల కల్పనకు చేస్తున్నట్లు మోట్లగూడెం గ్రామ సర్పంచ్ పొడుగు పెంటయ్య అన్నారు. మండల పరిధిలోని మోట్ల గూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం సర్పంచ్ మాట్లాడుతూ ఇటీవలే 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణం పూర్తి చేసుకున్న పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. పంచాయతీ శివారు గ్రామాల్లో వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ సహకారంతో పది లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తయినట్టు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఫేస్ వన్ లో 12 మంది లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసినట్టు తెలిపారు. కాగా ఐటీడీఏ ద్వారా మరో ఆరుగురికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయి అన్నారు. పంచాయతీలో 15 మంది లబ్ధిదారులకు చేయూత పెన్షన్లు మంజూరయ్యా యన్నారు. చిన్న పంచాయతీ కావడంతో నిధుల సమస్య తీవ్రంగా ఉందని గ్రామపంచాయతీలో కొన్ని అంత రహదారులకు సీసీ రోడ్లు వేయవలసి ఉందని దానికి వైరా శాసనసభ్య నిధులు మంజూరు అయ్యేలా చూడాలన్నారు. హెల్త్ సెంటర్ కు ప్రహరీ గోడ లేకపోవడంతో అవుతున్నాయని కాంపౌండ్ వాల్ ఏర్పాటుకు నిధులు అవసరం ఉందన్నారు. అదేవిధంగా అంగన్వాడి కేంద్రానికి సంబంధించి ప్రతిపాదనలు పంపామని వివో బిల్డింగు చేపట్టాల్సి ఉందన్నారు.

సర్వాయకుంటలో విబి జీ రాంజీ పనులు పరిశీలించిన ఎంపీడీవో సోంలాల్.



కామేపల్లి నవంబర్ 17 మీ వార్త ప్రతినిధి: కామేపల్లి మండలం బర్లగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వాయ కుంటలో జరుగుతున్న విబి -జి రామ్ జి పనులను ఎంపీడీవో ధరావత్ సోంలాల్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం దృష్ట్యా కూలీలు వి బి -జి రామ్ జీ పథకంను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తొలుత కూలీల మస్టర్ ను పర్యవేక్షించారు. చేసిన పనిని కూడా పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో టీఏ కుమార్, మేట్ వీరు, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

పట్ట భద్రుల గళమవుతా మీ స్వరం అయ్యి మండలిలో కొట్లాడుతా.

- వరంగల్ నల్గొండ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్.

- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఇన్చార్జ్ ఇస్మాయిల్.





ఖమ్మం నవంబర్ 17 మీ వార్త ప్రతినిధి: పట్టభద్రుల గళమవుతానని, మీ స్వరమై మండలిలో కొట్లాడతానని తెలంగాణ రక్షణ సేన ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు. ఖమ్మం నగరంలోని వైరా రోడ్ లో ఉన్న నాగార్జున ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రక్షణ సేన జిల్లా అధ్యక్షులు షేక్ హుస్సేన్ అధ్యక్షతన జరిగిన మీడియా సమావేశంలో డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ మాట్లాడారు. పాలక పక్షాలు సామాజిక న్యాయం పాటించకుండా అగ్రవర్ణాలకు పెద్దపీట వేయగా కాకతీయ విశ్వవిద్యాలయం నుండి తెలంగాణ ఉద్యమంలో అనేక సమస్యలు ఎదుర్కొని పోరాటం చేసిన బహుజన బిడ్డగా మీ ముందుకు తాను వస్తున్నానని అన్నారు. గతంలో వాగ్దానాలు చేసిన వ్యక్తులు పాలక పక్షాలకు తొత్తులుగా మారిన సందర్భంలో విద్యార్థి ఉద్యమ నాయకునిగా అందరికీ అండగా నిలుస్తానని, నిరుద్యోగుల సమస్యలు తెలిసిన వాడిగా కాకతీయ విశ్వవిద్యాలయం విద్యార్థి గా పిహెచ్డి సాధించి ఎన్నో ఆటుపోట్లు ఎదురైనా వేదరికం నుంచి ప్రజా సమస్యలు తెలిసిన పౌరుడిగా మీ ముందుకు వస్తున్నానని అన్నారు. మీలో ఒకడిగా, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల బిడ్డగా నన్ను ఆశీర్వదించి సేవ చేసే భాగ్యం కల్పించాలని కోరారు. బీసీ బిడ్డగా ప్రాంత వాసిగా ఉద్యమ నేతగా తాను చేసిన సేవలను గుర్తు ఉంచుకొని తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత ఆశీర్వాదంతో తనకిచ్చిన ఈ టికెట్ అశోక్ నగర్ సాక్షిగా నిరుద్యోగులుగా అవస్థలు పడుతున్న యువత అందరికీ తాను అండగా ఉంటానని అన్నారు. గతంలో హామీలు ఇచ్చి గెలిచిన వ్యక్తులు అధికార పార్టీలకు తొత్తులుగా మారినట్లు తాను మారనని, ప్రమాణ పూర్తిగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు క్షేత్రస్థాయిలో తెలిసిన వ్యక్తిగా నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. తనకు పట్టబద్రులు అవకాశం కల్పించి తన భుజాలపై చేతులు వేసి పనులు చేయించుకునే విధంగా నడుచుకుంటానని స్పష్టం చేశారు. ఈ రోజు వెలుగుమట్ల కార్యక్రమం మీకు తెలుసు, ఉమ్మడి ఖమ్మం జిల్లా లో ఆ రోజు విశారదన్ మహారాజ్ తో కలసి 3రోజులు కవితమ్మ నిరవధిక దీక్ష చేసి 400 కుటుంబాలకు ఇండ్ల పట్టాలు ఇప్పించారని అన్నారు. రాహుల్ గాంధీ రోహిత్ వేముల చట్టం తెస్తామని ప్రమాణం చేసి పోయినాడు ,ఆ తర్వాత తాము హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పోయి నిలదీస్తే రెండు రోజుల తరువాత మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేసారన్నారు. ఈరోజు ఖమ్మం అంటేనే సింగరేణి. అలాంటి సింగరేణినీ ఇక్కడి బొగ్గు గనులను కేంద్రం ప్రైవేట్ పరం చేస్తూ బొగ్గు గనులను అమ్ముతుంది. ఇక్కడ బిడ్డల ఉద్యోగాలను గాలి కీ వదిలేసి అమ్ముకొంటుందన్నారు. ఖమ్మం లో డిగ్రీ చేసి కోల్ బెల్ట్ లో కేటీపీఎస్ లో కాంట్రాక్ట్ కూలీలుగా ఖమ్మం పట్టభద్రుల బిడ్డలని మిగిలిపోతున్నారు. పోడు భూముల కోసం తన గ్రాడ్యుయేట్ బిడ్డలు పోరాడుతున్నారు. అయినా భూమి కి పట్టలేదు, నిరుద్యోగ బిడ్డలకు ఉద్యోగం రావడం లేదు ఇది ప్రభుత్వం నిర్లక్ష్యం అని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జ్ ఇస్మాయిల్ మాట్లాడుతూ.. తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత దళిత బీసీ వర్గాల బిడ్డగా మహబూబాబాద్ ప్రాంతానికి చెందిన ఒక బీసీ బిడ్డను ఎమ్మెల్సీ ఎన్నికల్లో బరిలో నిలిపారని, పేద వర్గాల అభ్యున్నతి కోసం కవితమ్మ చేస్తున్న కృషికి వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రులు అవకాశం కల్పించాలని కోరారు. తెలంగాణ ఉద్యమం పేరుతో పార్టీ స్థాపించి రాజకీయ ప్రయోజనాల కోసం సొంత లాభాలు వాటాల కోసం భారతీయ రాష్ట్ర సమితిగా ఏర్పడి ప్రజల అభిప్రాయాలను ఉద్యమ ఆశయాలను నెరవేర్చకుండా భారత రాష్ట్ర సమితి ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. విద్యార్థి ఉద్యమకారులను విస్మరించి కేవలం ఆర్థిక అవసరాలే ప్రధాన అంశాలుగా అభ్యర్థులను నిలబెట్టి ఉద్యమకారులకు మోసం చేసిందని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమంలో సర్వం కోల్పోయిన వారిని పక్కన పెట్టి అంగ బలం అర్థ బలం ఉన్న వారిని రాజకీయాల ప్రాధాన్యతనిస్తూ ఉద్యమకారులకు మొండి చేయి చూపిందని అన్నారు. అలాగే అధికార కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చి ఎన్నికల్లో విజయం సాధించినాక హామీలన్నీ తుంగలో తొక్కి అధికారమే పరమావధిగా రాజ్యం మేలుతూ ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. కేంద్రంలో అధికారం చెలాయిస్తున్న బిజెపి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రజలకు కుచ్చుటోపి పెట్టిందని అన్నారు. దేశంలో ఉన్నటువంటి ఎల్ఐసి, బిఎస్ఎన్ఎల్, స్టాఫ్ సెలక్షన్ కమిషన్, రైల్వే, పోస్ట్ ఆఫీస్, ఇంకా అనేక రంగాలు ప్రైవేట్ పరం చేస్తూ ప్రజలను హత పాతాళానికి తొక్కేస్తుందని అన్నారు. ప్రజలతో సంబంధాలు లేని వారిని ఇతర ప్రాంతాల నుంచి తీసుకొచ్చి స్థానిక ప్రజలను ఇబ్బంది పెట్టే పరిస్థితులు తీసుకొస్తుందని ఎద్దేవా చేశారు. బి ఆర్ ఎస్, బీజేపీ పార్టీ లు పేపర్ లీక్ లు చేసిన దానిని నెమర వేసుకోవాలని కోరారు.ఈ సమావేశంలో కార్యక్రమం లో పార్లమెంట్ ఇంచార్జ్ అనితా చౌదరి, జిల్లా ప్రధాన కార్యదర్శి వనం నాగేందర్, ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు బానోతు కిషన్ నాయక్, కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వీరన్న, ఖమ్మం టౌన్ అధ్యక్షులు కర్లపూడి రఫీ, టి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షులు వీరభద్రం, ఎస్టి సెల్ జిల్లా అధ్యక్షులు రాజ్ కుమార్, టి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు ప్రకాష్, సాగర్, వినోద్, సైదులు, మురళి, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు-

చేయూత పెన్షన్లను పంపిణీ చేసిన సర్పంచ్, ఉప సర్పంచ్, పాలకవర్గ సభ్యులు.





దమ్మపేట నవంబర్ 17 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు: దమ్మపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం సర్పంచ్ పగడాల రమాదేవిరాంబాబు, ఉపసర్పంచ్ అంగోతు శ్రీనివాసరావు, పాలకవర్గ సభ్యుల ఆధ్వర్యంలో నూతనంగా మంజూరైన చేయూత పెన్షన్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పగడాల రమాదేవిరాంబాబు మాట్లాడుతూ అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేతుల మీదుగా దమ్మపేట మండలంలోని నూతన పెన్షన్ లబ్ధిదారులకు మందలపల్లి ట్రైబల్ రెసిడెన్షియల్ పాఠశాల ప్రాంగణంలో పెన్షన్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఆ కార్యక్రమానికి హాజరుకాలేని దమ్మపేట గ్రామపంచాయతీ పరిధిలోని లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలను అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఉపసర్పంచ్ అంగోతు శ్రీనివాసరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు నూతన పెన్షన్లు మంజూరు చేయడం అభినందనీయమన్నారు. అర్హులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. కుటుంబ పెద్దను కోల్పోయిన నిరుపేద కుటుంబాలకు రూ.5 లక్షల బీమా సౌకర్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ వైద్య సదుపాయం, రేషన్ ద్వారా సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడంతో పాటు, స్థలం లేని నిరుపేదలకు కూడా ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. రైతుల సంక్షేమం కోసం రైతు భరోసా పథకం కింద ఇప్పటివరకు సుమారు రూ.35,839 కోట్లకు పైగా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు, రైతు రుణమాఫీ సుమారు రూ. 20,616 కోట్లకు పైగా నిధులను ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేసింది అన్నారు. పంచాయతీ ఎన్నికల సమయంలో ఓట్లు అభ్యర్థించేందుకు వచ్చినప్పుడు పలువురు ప్రజలు తమకు పెన్షన్లు రావడం లేదని సమస్యను తమ దృష్టికి తీసుకొచ్చారని పాలకవర్గ సభ్యులు గుర్తుచేశారు. ప్రజల సమస్యలను గుర్తించి, పేదల పక్షపాతిగా నిలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు నూతన పెన్షన్లు మంజూరు చేయడం ద్వారా వారి కోరికను నెరవేరుస్తూ ఆర్థిక భరోసా కల్పిస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, రూపా రాంబాబు, బత్తుల సాయి, గోళ్ళ భవాని, కృష్ణ యాదవ్, పూనెం పోలమ్మ, చిన్నశెట్టి నాగలక్ష్మి, గ్రామస్తులు పగడాల రాంబాబు, దాసరోజు రామారావు, పిట్టల శ్రీనివాసరావు, పంచాయతీ సిబ్బంది, పెన్షన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

పీవీ ఎన్ ఆర్ కాలనీ సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించిన సత్తుపల్లి ఏరియా జీఎం సరికొండ వెంకట చారి.

- ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు ప్రత్యేక కృతజ్ఞతలు.



సత్తుపల్లి నవంబర్ 17 మీ వార్త అర్ సి: సింగరేణి పీవీ ఎన్ ఆర్ కాలనీలో వీధి దీపాల సమస్యను ఐ ఎన్ టి యు సి యూనియన్ తరఫున అధికారుల దృష్టికి తీసుకెళ్లిన వెంటనే స్పందించి, సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టిన సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ సరికొండ వెంకట చారి కి ఐ ఎన్ టి యు సి సత్తుపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. గతంలో ఇదే సత్తుపల్లి ఏరియాలో ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా పనిచేసిన అనుభవం, ఇక్కడి పరిస్థితులు, కార్మికుల సమస్యలు, కాలనీ వాసుల ఇబ్బందులపై పూర్తి అవగాహన ఉన్న వెంకట చారి తిరిగి సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టడం కాలనీ వాసులకు ఎంతో సానుకూలమైన పరిణామమని కోటేశ్వరరావు పేర్కొన్నారు. స్థానిక సమస్యలపై ఆయనకు ఉన్న అవగాహనతో మరిన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

అదేవిధంగా కాలనీలో ఇంకా పరిష్కరించాల్సిన పలు సమస్యలపై కూడా జి ఎం ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా పరిష్కరించాల్సిన సమస్యలు:

1. పీవీయన్ ఆర్ కాలనీలో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలి.
2. స్విమ్మింగ్ పూల్ నిర్మాణం / అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు చేపట్టాలి.
3. ఏం డి క్వార్టర్స్‌లోని ప్రతి బ్లాక్‌లో ఖాళీగా ఉన్న ప్రదేశాలను వినియోగించుకుని పార్కింగ్ షెడ్లు ఏర్పాటు చేయాలి. తద్వారా వాహనాల పార్కింగ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి.
4. కాలనీలో వీధి దీపాలు, పారిశుధ్యం తదితర మౌలిక వసతులను నిరంతరం పర్యవేక్షించాలి.
5. కాలనీ వాసులు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను గుర్తించి పరిష్కరించాలి.వీధి దీపాల సమస్యపై వెంటనే స్పందించినట్లుగానే, మిగిలిన సమస్యల పరిష్కారంలో కూడా జి ఏం చొరవ చూపాలని కోరుతూ, సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం యాజమాన్యం మరింత ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో బ్రాంచ్ సెక్రటరీ మురళి కృష్ణ, శ్రీధర్,ఇక్బాల్,ఐ. వి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలు.. 420 హామీలు ఏమయ్యాయి?

- మూడేళ్లయినా హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం.

- చర్లలో బీఆర్ఎస్ మండల కమిటీ తీవ్ర నిరసన.

చర్ల నవంబర్ 17 మీ వార్త ప్రతినిధి: ఎన్నికల సమయంలో ప్రజలకు ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని చర్ల మండల బీఆర్ఎస్ కన్వీనర్ దొడ్డి తాతారావు విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వ వైఖరికి నిరసనగా చర్ల మండల బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు ఆధ్వర్యంలో మండల కమిటీ తీవ్ర అసంతృప్తి, నిరసన వ్యక్తం చేసింది.

ఈ సందర్భంగా దొడ్డి తాతారావు మాట్లాడుతూ 2023 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు, 420 హామీల పేరుతో ప్రజలకు అనేక ఆశలు కల్పించి అధికారంలోకి వచ్చిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను విస్మరించిందని ఆరోపించారు. ప్రజా పాలన అని చెప్పుకుంటున్న ప్రభుత్వం ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయలేదని, రైతు భరోసా కింద ఎకరాకు రూ.15 వేల ఆర్థిక సాయం అందడం లేదని, కౌలు రైతులకు తగిన న్యాయం జరగడం లేదని అన్నారు. రైతు బీమా అమలుపై కూడా రైతుల్లో అసంతృప్తి నెలకొందన్నారు.



దళిత బంధు కింద రూ.12 లక్షల సాయం అందించడం లేదని, కళ్యాణలక్ష్మి పథకంలో తులం బంగారం హామీ నెరవేరలేదని పేర్కొన్నారు.

మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, రూ.500కే గ్యాస్ సిలిండర్ హామీలు అమలుకు నోచుకోలేదని విమర్శించారు. ఆసరా పింఛన్లు రూ.4 వేలకు, వికలాంగుల పింఛన్లు రూ.6 వేలకు పెంచుతామన్న హామీలు నెరవేరలేదన్నారు.

నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్, నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతి హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు.

మహిళా విద్యార్థినులకు స్కూటీలు, ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి రూ.12 వేల సాయం, రైతు కూలీలకు రూ.12 వేల ఆర్థిక సాయం వంటి హామీలు కూడా అమలుకు నోచుకోలేదని ఆరోపించారు. ఎన్నికల ముందు అన్ని వర్గాల ప్రజలకు హామీలు ఇచ్చి ఓట్లు పొందిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వాటిని విస్మరించడం దారుణమన్నారు.

రైతులు, మహిళలు, యువత, కార్మికులు, పేదలు ఇలా ఏ వర్గానికీ ఇచ్చిన హామీల ప్రకారం న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ తక్షణమే అమలు చేయాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను ప్రభుత్వం నిలబెట్టుకోవాలని దొడ్డి తాతారావు, బీఆర్ఎస్ మండల కమిటీ డిమాండ్ చేశారు. ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

ఆదివాసీ యువకుడి హత్యపై తుడుందెబ్బ ఆగ్రహం

బాధ్యులపై హత్య కేసు నమోదు చేయాలి..

- మృతుడి కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం ఇవ్వాలి కాపుల నాగరాజు.

చర్ల నవంబర్ 17 మీ వార్త ప్రతినిధి: భద్రాచలంలో ఆదివాసీ యువకుడిపై జరిగిన దాడి, హత్య ఘటనను తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి కాపుల నాగరాజు తీవ్రంగా ఖండించారు. ఆదివాసులపై రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మంగళవారం చర్ల మండల కేంద్రంలో విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన ఈ మేరకు ప్రభుత్వాన్ని కోరారు. భద్రాచలం పూర్తిస్థాయి ఏజెన్సీ ప్రాంతమైనప్పటికీ, గిరిజనేతరులు ఇష్టానుసారంగా లాడ్జీలు ఏర్పాటు చేస్తూ ఆదివాసీ హక్కులు, చట్టాలను ఉల్లంఘిస్తున్నారని విమర్శించారు. లాడ్జీల పేరుతో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయని, వీటిపై అధికారులు నిర్లక్ష్యం వహించడం వల్ల ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గది కోసం లాడ్జికి వెళ్లిన ఆదివాసీ యువకుడిని అత్యంత దారుణంగా కొట్టి హత్య చేయడం అమానవీయమని పేర్కొన్నారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై వెంటనే హత్య కేసు నమోదు చేసి, చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మృతుడి కుటుంబానికి ప్రభుత్వం రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించడంతో పాటు, సంబంధిత లాడ్జి యాజమాన్యం నుంచి మరో రూ.50 లక్షల నష్టపరిహారం ఇప్పించాలని కోరారు.



భద్రాచలంలోని సంబంధిత ఉన్నతాధికారులు, ఇద్దరు ఐఏఎస్ అధికారులు ఈ ఘటనపై తక్షణమే స్పందించాలని సూచించారు. పట్టణంలోని అన్ని లాడ్జీలకు చట్టబద్ధమైన అనుమతులు ఉన్నాయో లేదో సమగ్రంగా తనిఖీలు నిర్వహించి, నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న లాడ్జీలను వెంటనే సీజ్ చేయాలని కోరారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రత్యేక చొరవ తీసుకొని బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అలాగే భద్రాచలంలో కొత్తగా చేపడుతున్న నిర్మాణాలు, నిర్మాణంలో ఉన్న భవనాలపై కూడా అధికారులు సమగ్ర విచారణ జరపాలని అన్నారు. ఆదివాసీ భూములు, హక్కులు, చట్టాలకు విరుద్ధంగా చేపడుతున్న నిర్మాణాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో 1/70 చట్టం, పీసా చట్టాలను పటిష్టంగా అమలు చేసినప్పుడే ఆదివాసుల హక్కులకు రక్షణ ఉంటుందని కాపుల నాగరాజు పేర్కొన్నారు. ఆదివాసుల ప్రాణాలకు, ఆస్తులకు, హక్కులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని తుడుందెబ్బ తరఫున డిమాండ్ చేశారు.

టిబిజికెస్ ఆధ్వర్యంలో త్వరలోనే సింగరేణి పరిరక్షణ యాత్ర.





- టిబిజికెస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి.

కొత్తగూడెం నవంబర్ 17 మీ వార్త ఆర్ సి: గోదావరి ఖని లోని టిబిజికెస్ కేంద్ర కార్యాలయం లో నిర్వహించిన కేంద్ర కమిటీ సమావేశంలో అన్ని ఏరియాలకు చెందిన కేంద్ర కమిటి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల వైఫల్యం కారణంగా సింగరేణి కార్మికులు అనేక హక్కులు కోల్పోయే పరిస్థితి దాపురించింది కార్మికులకు ఉత్పత్తి కి కావలసిన కనీస పనిముట్లు .పరికారాలు .రక్షణ సామాగ్రి ని కూడా అందించలేక పోవడంతొ ఉత్పత్తి కుంటు పడుతుంది. నిత్యం ప్రమాదాల పరంపర కొనసాగుతుంది కొత్త హక్కులు దేవుడెరుగు ఉన్న హక్కులు ఒక్కొక్కటి పోతున్నాయి సింగరేణి కి నూతన బొగ్గు గనులు రాకపోవడం ఉన్న గనులు మూతపడుతుండటం వలన సంస్థ పరిస్థితి అగమ్య గోచరంగా మారింది యాజమాన్యం తొ పోరాడాల్సిన గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు కెవలం
పైరవీలకె పరిమితమై కార్మికులకు అన్యాయం చేస్తున్నాయి గుర్తింపు కాల పరిమితి పూర్తి అయిన కూడా చందాలకు అలవాటు పడిన ఏఐటీయూసీ ఎన్నకలంటేనే గజగజలాడుతూ అదికార పీటాన్ని అంటిపెట్టు కుని ఉంటుంది గుర్తింపు సంఘ నాయకులు ప్రీ మస్టర్లు పడుతూ కార్మికుల సమస్యల పై నోరెత్తడం లేదు
పోరాటాల ద్వారానే హక్కులు సాదించబడతాయి అని టిబిజికెస్ భావిస్తుంది. దానిలో భాగంగా టిబిజికెస్ కార్మిక హక్కుల సాదనకు చెపట్టబోయె కార్యక్రమాలలో కార్మికులందరు పాల్గొనాలని పిలుపునిచ్చారు
ఈ. సమావేశం పలు అంశాలు సమస్యలపై తీర్మాణాలు చేయడం జరిగింది. సింగరేణి సంస్థకు జెన్కొ మరియు ట్రాన్ స్కొ నుంచి రావలసిన 60 వేల కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలి. 12 వ వేజ్ బోర్డ్ కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలి. వేజ్ బోర్డు అగ్రిమెంట్ అయ్యె వరకు 40% ఐ ఆర్ కార్మికులకు చెల్లించాలి. వేలంతో సంబందం లేకుండా సింగరేణికి నేరుగా గనుల కేటాయింపు చేయాలి. సింగరేణి లోని హాస్పటల్ లలో నాణ్యమైన వైద్యం అందించాలి.
కార్మికులకు ప్రభుత్వ హామి మేరకు 250 గజాల స్థలం కేటాయింపు చేయాలి. 20 లక్షల వడ్డీ లేని రుణం ఇవ్వాలి. 2019 నుండి డిస్మస్ కార్మికులకులందరికి ఎలాంటి షరతులు లేకుండా తీసుకోవాలి. 2026 లో డిస్మస్ అయిన వారికి పరగణలోకి తీసుకోవాలి.
మారుపేర్ల సమస్యను వెంటనే పరీష్కరించాలి.
వేయిటింగ్ లో ఉన్న 300 మంది డిపెండెంట్లకు వెంటనే నియామక పత్రాలివ్వాలి
సింగరేణి లో కొరత ఉన్న పనిముట్లు మరియు స్పేర్స్ కొనుగోలు చేయాలి. ప్రతినెల మెడికల్ బోర్డు ఎర్పాటు చేసి బోర్డ్ కి పెట్టుకున్న కార్మికులందరిని అన్ ఫిట్ చేయాలి
సింగరేణి కార్మిక వాడలలో మౌలిక సదుపాయాలు మెరుగుపర్చాలి. క్వార్టర్ ల నిర్వహణ మెరుగుపర్చాలి. పెండింగ్ లో ఉన్న ప్రమోషన్లు ఇంటర్నల్ క్లరికల్ తదితర పరిక్షలను వెంటనే నిర్వహించాలని తీర్మాణించారు.
అనంతరం కేంద్ర కమిటి వివిద ఎరియాలలో కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించారు. ఈ సమావేశంలో ప్రదాన కార్యదర్శులు కాపు కృష్ణ,కెతిరెడ్డి సురెందర్ రెడ్డి .వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి. సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమరయ్య పర్లపల్లి రవి మంగిలాల్ చెల్పూరి సతీష్ బడికెల సంపత్ ప్రభాకర్ రెడ్డ, గడప రాజయ్య నాగెల్లి వెంకటేశ్వర్లు తుమ్మ శ్రీనివాసరావు, కాగితం విజయ్ కుమార్, ఎంటెక్ మహేందర్ అన్ని ఎరియాల కేంద్ర కమిటి నాయకులు పాల్గొన్నారు.

నేడే ఇల్లందు పెన్షనర్స్ భవన్లో మానవ హక్కుల చట్టాలపై అవగాహన సదస్సు: నియోజకవర్గ కన్వీనర్ లావుడ్య సునేష్ నాయక్.



ఇల్లందు నవంబర్ 17 మీ వార్త ప్రతినిధి ప్రతినిధి: ఇల్లందు గోవింద్ సెంటర్ లోని పెన్షనర్స్ భవన్ లో బుధవారం ఉదయం 10 25 నిమిషములకు మానవ హక్కుల చట్టాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయనైనదని ఈ అవగాహన సదస్సుకు హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు కొరిమి సుందర్, నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ మంగళపల్లి హుస్సేన్, మహిళా సంఘం మండల అధ్యక్షురాలు శిరీష హాజరు కానున్నట్లు ఇల్లందు నియోజకవర్గ హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు లావుడ్య సునేష్ నాయక్ తెలిపారు. ఎన్ని పనులు ఉన్నప్పటికీ పక్కనపెట్టి ఈ అవగాహన సదస్సుకు హాజరై చట్టాలపై మనకున్న హక్కుల గురించి తెలుసుకోవాలని సునేష్ నాయక్ కోరారు.

శబరి బాలికా నిలయంకు వితరణ.



చర్ల నవంబర్ 17 మీ వార్త ప్రతినిధి: వనవాసీ కళ్యాణ పరిషత్ శబరి బాలికా నిలయంకు నిలయ కమిటీ సభ్యురాలు పోలిన రమాదేవి బందువుకు గొట్టిపాటి హిమజ, నల్లూరి ఉదయలక్ష్మి మిక్సీని అందచేసారు. ఈ సందర్భంగా నిలయ కమిటీ కార్యదర్శి బండా స్వరూపరాణి అద్యక్షతన జరిగిన సమావేశంలో వనవాసీ గౌరవ సలహాదారులు, విశ్రాంత ప్రదానోపాధ్యాయులు బివిఎస్ఎల్ నరసింహారావు మాట్లాడుతూ వనవాసీ కళ్యాణ పరిషత్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రములోనే గిరిజన బాలికల కొరకు మొట్టమొదటి బాలికా నిలయం చర్ల ఏర్పాటు చేయడం హర్షనీయమని పేర్కొన్నారు. గిరిజన బాలికలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకొని శ్రద్ధతో చదివి ఉన్నత స్థితికి చేరుకోవాలన్నారు. వసతిగృహం ఏర్పాటు చేసిన మొదటి ఏడాదే అవరాలను గుర్తించి దాతలు పలు విదాలా సహాయ సహకారాలను అందచేయడం హర్షనీయమని పేర్కొన్నారు. ఇతరులు సైతం సహకారం అందచేసి బాలికా విద్యను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. మరోవైపు డిల్లీ బజార్ యజమాని చింతలపూడి వెంకటరమణ బాలికలను అవసరమైన అలంకరణ సామగ్రి, అద్దం అందచేసారు.
కార్యక్రమంలో కొమరం భీం నిలయ కమిటీ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ, సహ కోశాదికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, శబరి బాలికా నిలయ సహ కార్యదర్శి బుటారి సుజాత, కమిటీ సభ్యురాలు పోలిన రమాదేవి, చింతలపూడి వెంకటరమణ, నిలయ ప్రముఖ్ వరలక్ష్మి, విద్యార్థినిలు పాల్గొన్నారు.

మద్దులపల్లి ఉన్నత పాఠశాలలో మంచినీటి బోరుకు మరమ్మతులు.

- పరిశీలించిన సర్పంచ్ పడిగ నాగమణి, ఉప సర్పంచ్ గడ్డం వెంకటేశ్వర్లు.



కామేపల్లి నవంబర్ 17 మీ వార్త ప్రతినిధి: కామేపల్లి మండలం మద్దులపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణం లోని మంచినీటి బోరు కు మంగళవారం మరమ్మతులు నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులకు, పాఠశాల సిబ్బంది, మధ్యాహ్న భోజనం వర్కర్లకు మంచినీటిని అందించే చేతి పంపు రిపేరుకు గురైంది. ఈ విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్,ఉపాధ్యాయులు సర్పంచ్ పడిగ నాగమణి, ఉప సర్పంచ్ గడ్డం వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకు వెళ్ళగా వారు స్పందించి బోర్ మెకానిక్ ఎర్రబోయిన లక్ష్మీనారాయణ ద్వారా బోరు రిపేరు పనులు నిర్వహించారు. దీంతో నీటి సమస్య ఇక్కడ తొలగిపోయింది. బోరు రిపేరు పనుల విషయంలో ప్రత్యేక చొరవ చూపిన సర్పంచ్, ఉప సర్పంచ్ లకు ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రు లు కృతజ్ఞతలు తెలిపారు.

కామేపల్లి లో ఇరిగేషన్, వ్యవసాయం,పశు వైద్య శాఖ ప్రతిపాదన పనుల పై ఏపీడి, ఎంపీడీవో సమీక్ష.





కామేపల్లి నవంబర్ 17 మీ వార్త ప్రతినిధి: జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, డి ఆర్ డి ఓ ఆదేశాల మేరకు వివి -జి రామ్ జీ కన్వర్జెన్స్‌లో భాగంగా ఇరిగేషన్, వ్యవసాయం, పశు వైద్య శాఖల పనుల ప్రతిపాదనల పై కామేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏపీడి చలపతిరావు, ఎంపీడీవో ధరావత్ సోంలాల్ మంగళవారం సమీక్షించారు. చెరువుల రిపేర్లు, జంగిల్ క్లియరెన్స్, ఫీల్డ్, ఫీడర్ కాలువలు, పశు వైద్య శాఖ కు సంబంధించి న క్యాటిల్ ట్రఫ్స్ పనులు, వ్యవసాయ శాఖకు చెందిన గడ్డి పెంపకం, అజోలా పనులపై వారు సమీక్షించారు. ఈ సమావేశంలో ఎం పి ఓ వివిఎస్ శాస్త్రి, మండల ప్రజా పరిషత్ సూపరిండెంట్ తన్నీరు నరేందర్, పి ఆర్ ఏ ఈ వేములపల్లి కేశవులు, ఇరిగేషన్ ఏఈ శ్యామ్, ఏపీవో అద్దంకి శ్రీరాణి, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్లు సుప్రియ, భాస్కర్, బావ్ సింగ్, కుమార్, సి ఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బియ్యం వితరణ.



కారేపల్లి నవంబర్ 17 మీ వార్త ప్రతినిధి: మండల పరిధిలోని మాదారం, గ్రామపంచాయతీ బి ఆర్ఎస్ ఉద్యమకారుడు బండ్ల వెంకన్న ఇటీవల అనారోగ్యంతో చనిపోగా కుటుంబానికి దిశ దినా కార్యక్రమానికి జిల్లా నాయకులు బానోత్ సుందర్లాల్ వారి కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని ఇవ్వగా నేతలు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ జిల్లా బి ఆర్ఎస్ నాయకుడు ఎస్.కె గౌసుద్దీన్, ఖలీల్ ఖాన్, బర్మవత్ కోటి, మూడ్ ఈశ్వరి, 2వ వార్డు సభ్యులు వేములపల్లి వీరన్న, 8వ వార్డు అజ్మీర నర్సింగ్, వీరన్న, బద్రు, జానయ్య, లాలు, ప్రసాద్ షేక్ అజారుద్దీన్ షేక్ రోహిన్ షేక్ అబ్దుల్ వాహనం షేక్ ముస్తఫా తదితరులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి సేవించిన ముగ్గురికి వైద్య పరీక్షల్లో పాజిటివ్ డీ-అడిక్షన్ కేంద్రానికి తరలింపు: పట్టణ సీఐ తాటిపాముల సురేష్.



ఇల్లందు నవంబర్ 17 మీ వార్త ప్రతినిధి: జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లాలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగంపై పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి చర్యలు చేపడుతున్నారు. ఈ క్రమంలో ఇల్లందు డీఎస్పీ యు. వెంకన్నబాబు మార్గనిర్దేశం లొ ఇల్లందు పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి సేవిస్తున్న ముగ్గురు వ్యక్తులను పట్టణ సిఐ సురేష్ ఆధ్వర్యంలో పోలీసులు అదుపులోకి తీసుకుని వైద్య పరీక్షలు నిర్వహించగా, ముగ్గురికీ గంజాయి సేవించినట్లు పరీక్షల్లో నిర్ధారణ అయిందని,
వైద్య పరీక్షల నివేదికల ఆధారంగా తదుపరి చట్టపరమైన చర్యల్లో భాగంగా ముగ్గురినీ ఇల్లందు మెజిస్ట్రేట్ కోర్టు ముందు హాజరుపరిచామని అనంతరం వారిని భద్రాచలంలోని డీ-అడిక్షన్ కేంద్రానికి తరలించిన్నట్లు సి సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఇల్లందు పట్టణ సీఐ తాటిపాముల సురేష్ మాట్లాడుతూ, గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడటం వల్ల వ్యక్తుల ఆరోగ్యం, భవిష్యత్తు, కుటుంబ జీవితం తీవ్రంగా ప్రభావితమవుతాయని ఆయన తెలిపారు. మత్తు పదార్థాల వినియోగం వ్యక్తిగత జీవితానికే కాకుండా సమాజ భద్రతకు కూడా ముప్పుగా పరిణమిస్తుందని పేర్కొన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ విద్య, ఉపాధి, ఉన్నత లక్ష్యాలపై దృష్టి సారించాలని సూచించారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల విక్రయాలు, వినియోగానికి పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ సురేష్ హెచ్చరించారు. మత్తు పదార్థాలకు బానిసైన వారు స్వచ్ఛందంగా డీ-అడిక్షన్ కేంద్రాల సేవలను వినియోగించుకుని వ్యసనాల నుంచి బయటపడాలని సి ఐ సురేష్ సూచించారు. ఈ కార్యక్రమం లొ ఎస్ ఐ లు ఉమ, పి. ఎస్. పాణి, సిబ్బంది లాల్ సింగ్, రవి, బాలు ప్రవీణ్ పాల్గొన్నారు.

విద్యాశాఖ తీరు పట్ల కలెక్టర్ స్పందించాలి..



ఇల్లందు నవంబర్ 17 మీ వార్త ప్రతినిధి: ఇల్లందు మండలంలో కొందరు ఉపాధ్యాయుల వ్యవహరిస్తున్న తీరు దాని పట్ల జిల్లా విద్యాశాఖ అధికారి వ్యవహరిస్తున్న వైఖరి తీరు పట్ల జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని పిడిఎస్యు జిల్లా నాయకులు గణేష్ తెలిపారు. విద్యాశాఖ సమస్యలు కొందరు ఉపాధ్యాయులపై వస్తున్న ఆరోపణలపై చర్యలు తీసుకోవాలంటూ పిడిఎస్యు ఆధ్వర్యంలో ఇల్లందులో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ అధికారి పాఠశాలల పర్యవేక్షణ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కొందరి ఉపాధ్యాయులపై ఆరోపణలు వస్తున్న ఉత్తర్వులలో తీసుకుంటున్న చర్యల తిరుపట్ల జిల్లా అధికారులు స్పందించాలన్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని వారిని విడుదల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

భూదాన్ బోర్డు నుండి స్పష్టత తీసుకొని చర్యలు చేపడుతాం.

- భూముల పున పరిశీలించి ప్రక్రియ పూర్తయ్యాక చర్యలు తీసుకుంటాం.
- ఐటీడీఏ పీవో బి.రాహుల్.



భద్రాచలం నవంబర్ 17 మన మీ వార్త: దమ్మపేట మండలం, నాగుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని నల్లివారిగూడెం గ్రామంలో అటవీ మరియు రెవెన్యూ భూముల సరిహద్దులను నిర్ణయించే అంశంపై త్వరలో పునఃపరిశీలించి తదుపరి చర్యలు తీసుకుంటామని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్ పోడు సాగుదారులకు సూచించారు. మంగళవారం తన ఛాంబర్ లో అటవీ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు మరియు పోడు దరఖాస్తుదారుల సమక్షంలో భూములకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 30 మంది పోడు సాగుదారుల కుటుంబాలు ఆర్ఓఎఫ్ ఆర్ చట్టం, 2006 కింద వ్యక్తిగత అటవీ హక్కు పట్టాల కోసం దరఖాస్తులు చేసుకున్నారని, అలాగే మరో 350 మంది వ్యక్తులు తాము భూదాన్ బోర్డు నుండి పొందిన భూములపై హక్కులు కోరుతున్నారని ఆయన అన్నారు. నల్లారివారి గూడెం గ్రామస్తుల ద్వారా వివరాలు తెలుసుకొని అటవీ మరియు రెవెన్యూ శాఖలు సమర్పించిన రికార్డులను పరిశీలించడం జరిగిందని, కానీ రికార్డులలో వారు భూముల యొక్క వివరాలు సరిగా లేనందున మరల భూదాన్ బోర్డు వారికి ప్రతిపాదనలు పంపి వారి నుండి స్పష్టత తీసుకున్న తర్వాత మరియు భూముల పునఃసర్వే ప్రక్రియ పూర్తయ్యాక, ఈ విషయంలో తదుపరి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఇన్చార్జి ఆర్ ఓ ఎఫ్ ఆర్ గన్యా నాయక్, ఫారెస్ట్ డివిజనల్ మేనేజర్ రెజ్వ భారతి, ఫారెస్ట్ జనరల్ మేనేజర్ డాక్టర్ జి స్రైలాబ్, దమ్మపేట డిటి బద్రు మరియు ఫారెస్ట్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చర్ల అటవీ ప్రాంతంలో మావోయిస్టుల మూడు డంపులు స్వాధీనం.

- 280 బీజీఎల్‌లు గుర్తించిన పోలీసులు.
- లొంగిపోయిన మావోయిస్టుల సమాచారంతో గాలింపు చర్యలు.

చర్ల నవంబర్ 17 మీ వార్త ప్రతినిధి: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల పరిధిలోని తెలంగాణ--ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర సరిహద్దు అటవీ ప్రాంతంలో సీపీఐ మావోయిస్టు పార్టీకి చెందిన మూడు డంపులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటిలో మొత్తం 280 బీజీఎల్‌లు (బ్యారెల్ గ్రెనేడ్ లాంచర్లు) ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ నెల 16న లొంగిపోయిన మావోయిస్టులు అందించిన విశ్వసనీయ సమాచారం మేరకు చర్ల పోలీసులు, స్పెషల్ పార్టీ సిబ్బంది, బాంబు నిర్వీర్య బృందం సంయుక్తంగా పూజారి కాంకేర్ గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో సీపీఐ మావోయిస్టు పార్టీ పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పీఎల్‌జీఏ) బెటాలియన్‌కు చెందిన మూడు రహస్య డంపులను గుర్తించారు. ఒక్కో డంపులో సింథటిక్ వాటర్ ట్యాంక్ డ్రమ్‌లలో దాచిన బీజీఎల్‌లను బయటకు తీసి లెక్కించగా మొత్తం 280 ఉన్నట్లు వెల్లడైంది. 2025 సంవత్సరం ప్రారంభంలో పీఎల్‌జీఏ బెటాలియన్ వికేంద్రీకరణ జరిగిన సమయంలో బెటాలియన్‌కు చెందిన మొదటి కంపెనీకి సంబంధించిన ఈ ఆయుధాలను కొనుగోలు చేసి అటవీ ప్రాంతంలో రహస్యంగా దాచినట్లు పోలీసులు గుర్తించారు. భవిష్యత్తులో అవసరాల కోసం మావోయిస్టులు ఈ డంపులను ఏర్పాటు చేసినట్లు పోలీసుల ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో పలువురు మావోయిస్టులు తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోవడంతో వారి ద్వారా పార్టీ రహస్య స్థావరాలు, డంపులకు సంబంధించిన సమాచారం వెలుగులోకి వస్తోందని పోలీసులు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న లొంగుబాటు, పునరావాస విధానానికి ఆకర్షితులై పలువురు మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకి వస్తున్నారని పేర్కొన్నారు.



2024 నుంచి ఇప్పటివరకు వివిధ స్థాయిలకు చెందిన 824 మంది మావోయిస్టు క్యాడర్లు తెలంగాణ ప్రభుత్వం ఎదుట లొంగిపోయినట్లు పోలీసు శాఖ వెల్లడించింది. లొంగిపోయిన వారికి నగదు ప్రోత్సాహకాలు, ఇళ్ల నిర్మాణానికి సహాయం, వ్యవసాయ భూమి, స్వయం ఉపాధి కోసం బ్యాంకు రుణాలు, ఆరోగ్య రక్షణ పథకం కింద ఆరోగ్య కార్డులు అందిస్తున్నట్లు తెలిపింది. ఆసక్తి ఉన్నవారికి వివిధ రంగాల్లో నైపుణ్య శిక్షణ కూడా కల్పిస్తున్నట్లు పేర్కొంది. ఇంకా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టు నాయకుడు ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతితో పాటు ఇతరులు కూడా ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలోకి రావాలని తెలంగాణ పోలీసు శాఖ విజ్ఞప్తి చేసింది. మారుతున్న పరిస్థితులను అర్థం చేసుకొని రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చింది.

అభివృద్ధి సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రాధాన్యత -- ఎమ్మెల్యే జారె.

ములకలపల్లి నవంబర్ 17 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు: 506 మంది నూతన పెన్షన్ లబ్ధిదారులకు అర్హత పత్రాల పంపిణీ నియోజకవర్గంలో సామాన్యులకు మరో విడత ఇందిరమ్మ ఇళ్లు ఇందిరాగాంధీ జయంతి రోజు లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ ములకలపల్లి మండల కేంద్రంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన నూతన చేయూత పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొని 506 మంది నూతన పెన్షన్ లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలు, అర్హత పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తోందని తెలిపారు. అందులో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అశ్వారావుపేట నియోజకవర్గం లో అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం మొదటి విడతలో కేటాయించిన 3,500 ఇళ్లకు అదనంగా మరో 1,000 ఇళ్లను సాధించామని కొండరెడ్డి గిరిజన గ్రామాలకు ప్రత్యేకంగా 250 ఇళ్లను కేటాయించినట్లు వివరించారు. మొత్తం 4,750 ఇళ్లను మొదటి విడతలో నియోజకవర్గ ప్రజలకు అందించామని తెలిపారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్లను కూడా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని అతి త్వరలోనే ఎలాంటి రాజకీయ పక్షపాతం లేకుండా పూర్తిగా పారదర్శకంగా అర్హులైన వారికి ఇళ్లు అందించేలా కృషి చేస్తున్నానని చెప్పారు. గడ్డితో నిర్మించిన ఇళ్లు, తాటాకు ఇళ్లు, పూరి గుడిసెల్లో నివసిస్తున్న వారిని గుర్తించి రెండో విడత ఇళ్ల మంజూరుకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు



కాంగ్రెస్ పార్టీ నాయకులకు సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణం గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ రూ.500కే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నియోజకవర్గంలోని అనేక పేద కుటుంబాలకు వైద్య సహాయం అందిస్తున్నామని ఎవరైనా ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతుంటే తనను సంప్రదించాలని సూచించారు. అవసరమైన వారికి హైదరాబాద్‌లోని ప్రముఖ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం అందించేందుకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఎల్ఓసీల ద్వారా ఇతర నియోజకవర్గాల ప్రజలకు కూడా వైద్య సహాయం అందిస్తున్నామని తెలిపారు. అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో సుమారు రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం జరుగుతోందని ఈ పాఠశాల పూర్తయితే ముఖ్యంగా గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందని ఎమ్మెల్యే వివరించారు. 13 ఏళ్ల తర్వాత కొత్త పెన్షన్ల పంపిణీపై లబ్ధిదారుల ఆనందం గత 13 సంవత్సరాలుగా కొత్త పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులకు కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా పెన్షన్లు మంజూరు చేసి ఆర్థిక భరోసా కల్పిస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొత్తగా పెన్షన్లు పొందుతున్న లబ్ధిదారులతో స్వయంగా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రభుత్వం నుంచి అందుతున్న ఈ సహాయం తమ కుటుంబాలకు ఎంతో ఉపయోగ పడుతుందని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. పేద ప్రజలకు అండగా నిలుస్తూ సంక్షేమం అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తున్న ప్రజా పాలనకు ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాలని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళాకాంగ్రెస్ అధ్యక్షురాలు పొదిలి జ్యోతి, మండల అధ్యక్షులు జహీర్ , యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు పాలకుర్తి సుమిత్ , జిల్లా పి సి సి సభ్యులు మాజీ మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్ రావు , పిసిసి జిల్లా సభ్యులు తుమ్మా రాంబాబు, సీనియర్ నాయకులు పేటేటి నరసింహారావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొడిమే వంశీ, మాజీ చైర్మన్ కరుటూరి కృష్ణ, కారం సుధీర్, కుంజా రవి, కోర్స చంద్రలేఖ, మడకం రవి, గాడి తిరుపతి రెడ్డి, పాలకుర్తి రత్నభూషణం, సత్యనారాయణ, మండల ప్రత్యేక అధికారి రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, ఉపసర్పంచులు, ప్రజాప్రతినిధులు నూతన పెన్షన్ లబ్ధిదారులు అనుబంధ సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం వినియోగించు కోవాలి.

- అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా భద్రత కల్పించడమే ప్రభుత్వలక్ష్యం.
- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్.

ఖమ్మం నవంబర్ 17 మీ వార్త ప్రతినిధి: ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుకు ఖమ్మం జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు జరుగుతున్నాయని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి అర్హులైన కుటుంబానికి రూ. 5 లక్షల జీవిత బీమా భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, కుటుంబంలోని సంపాదించే సభ్యునికి జీవిత బీమా రక్షణ కల్పించడం ద్వారా ఆ కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తున్నదని తెలిపారు. నవంబర్ 19 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం కానున్న ఈ పథకాన్ని జిల్లాలో ప్రతి కుటుంబానికి వర్తింపజేసే లక్ష్యంతో అధికారులు పకడ్బందీ ప్రణాళికతో అధికారులు పనిచేస్తున్నారు అన్నారు.నెల రోజుల పాటు ప్రత్యేక క్యాంపుల నిర్వహణనవంబర్ 19న పథకాన్ని ప్రారంభించిన అనంతరం నెల రోజుల పాటు జిల్లాలోని ప్రతి గ్రామంలో, మున్సిపాలిటీల పరిధిలోని ప్రతి వార్డులో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తారని అన్నారు. ప్రతి జనావాసం పరిధిలో క్యాంపు వారం రోజుల పాటు కొనసాగుతున్నది.నెల రోజుల వ్యవధిలో ప్రతి బృందం కనీసం నాలుగు క్యాంపులు నిర్వహించేలా చర్యలు ప్రభుత్వం తీసుకున్నది అని తెలిపారు. జిల్లాలోని ప్రతి జనావాసానికి క్యాంపు అందేలా అవసరమైన సంఖ్యలో బృందాలను ఏర్పాటు చేయ డం జరిగింది అని తెలిపారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా జనావాసాల వారీగా క్యాంపుల షెడ్యూల్ రూపొందించార

ని, క్యాంపుల ఏర్పాటుపై ముందస్తుగా టాంటాం ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. ప్రతి గ్రామం, పట్టణ వార్డులో క్యాంపు నిర్వహించే తేదీలు, ప్రదేశాల వివరాలను ప్రజలకు ముందుగానే తెలియజేయాలని తెలిపారు. క్యాంపుల్లో అవసరమైన సౌకర్యాలు, కౌంటర్లు ప్రతి క్యాంపులో తప్పనిసరిగా హెల్ప్ డెస్క్‌ఉంటుంది అన్నారు.
క్యాంపులకు వచ్చే సుమారు 200 మంది ప్రజలు వేచి ఉండేందుకు సరిపడా సౌకర్యాలు కల్పించాలని, దరఖాస్తుల స్వీకరణకు ప్రతి క్యాంపులో ఐదు కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రేషన్ కార్డు లేని కుటుంబాల వివరాలు నమోదు చేసేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా దరఖాస్తుల స్వీకరణ, పత్రాల పరిశీలన, ఆధార్ ధృవీకరణ, నామినీ వివరాల నమోదు ప్రక్రియలను సులభతరం చేయాలని సూచించారు. వృద్ధులు, దివ్యాంగులు, బలహీన వర్గాలకు చెందిన వారికి ప్రాధాన్యతనిస్తూ ప్రత్యేక సహాయం అందించాలని పేర్కొన్నారు. ప్రతి క్యాంపులో త్రాగునీరు, కుర్చీలు, విద్యుత్, ఇంటర్నెట్, ప్రింటర్, పవర్ బ్యాకప్ వంటి సదుపాయాలు కల్పించాలని తెలిపారు.
వినియోగించు కోవాలని సూచించారు. పథకం అర్హతలు, బీమా వివరాలు ఈ పథకం క్రింద ఒక్కో కుటుంబానికి రూ. 5 లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పించ నున్నట్లు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్య నారాయణ గౌడ్ తెలిపారు. కుటుంబంలోని సంపాదించే సభ్యుని వయస్సు 18 నుంచి 59 సంవత్సరాల మధ్య ఉండాలని వివరించారు.ఆహార భద్రత కార్డు లేని కుటుంబాలు కూడా ఈ పథకంలో కొత్తగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అటువంటి కుటుంబాలు ఖాళీ దరఖాస్తు ఫారం తీసుకుని వివరాలు నింపి, బీమాదారుని ఆధార్ కార్డు ప్రతిని జతచేసి సమర్పించాలని పేర్కొన్నారు. 'ఖీజ లేదు' అనే ఆప్షన్‌ను ఎంపిక చేసి,



ఆధార్ ఓటీపీ ద్వారా ధృవీకరణ అనంతరం కుటుంబ సభ్యులు, బీమాదారుడు, నామినీ వివరాలు నమోదు చేసి రసీదు పొందవచ్చని వివరించారు. అవసరమైన పత్రాలు, నామినీ వివరాలు నమోదు సమయంలో బీమాదారుని ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. కుటుంబ సభ్యులందరి ఆధార్ నంబర్లు, ఆహార భద్రత కార్డు లేదా రేషన్ కార్డు ఉంటే మొబైల్ నంబర్, నామినీకి సంబంధించిన వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. బీమాదారుడు నామినీ వివరాలను నమోదు చేసే సమయంలో జాగ్రత్త వహించాలని తెలిపారు.

ఒక్క మెసేజ్‌తో విద్యార్థికి అత్యవసర వైద్యం.

- సామాన్యుడి సమాచారానికీ తక్షణ స్పందన.. విద్యార్థికి అండగా రాష్ట్ర కాంగ్రెస్ అగ్రనేత డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్.
- వాట్సాప్ సందేశంతో స్పందించి ఖమ్మంలో అత్యవసర ఆపరేషన్‌కు చొరవ.
- ఆపదలో ఉన్న విద్యార్థికి అండగా నిలిచిన డాక్టర్ మట్టా దంపతులు.. తల్లిదండ్రుల కృతజ్ఞతలు.





సత్తుపల్లి నవంబర్ 17 మీ వార్త ఆర్ సి: సాయం కోరిన స్వరం చిన్నదైనా.. స్పందించే మనసు గొప్పదై ఉండాలి!" అన్న మాటకు ఈ ఘటన ఒక ఉదాహరణగా నిలిచింది. సామాన్యుడి నుంచి వచ్చిన ఒక్క వాట్సాప్ సందేశానికి స్పందించి, అనారోగ్యంతో బాధపడుతున్న ఓ విద్యార్థికి అత్యవసర వైద్యసాయం అందేలా రాష్ట్ర కాంగ్రెస్ అగ్రనేత డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ చొరవ తీసుకున్నారు. కల్లూరు పట్టణంలోని తెలంగాణ గ్రామర్ స్కూల్‌లో పదో తరగతి చదువుతున్న ఓ విద్యార్థి అపెండిక్స్ సమస్యతో తీవ్ర కడుపునొప్పితో బాధపడుతున్నాడు. కుమారుడి ఆరోగ్య పరిస్థితిపై ఆందోళన చెందిన తండ్రి, స్థానిక జర్నలిస్ట్ చెవుల నరేష్ ఈ విషయాన్ని వాట్సాప్ ద్వారా డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. సమాచారం అందిన వెంటనే స్పందించిన డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా విద్యార్థికి వైద్యసాయం అందేలా చర్యలు చేపట్టారు. ఖమ్మంలోని ప్రముఖ ఆసుపత్రిలో విద్యార్థికి అత్యవసర శస్త్రచికిత్స (ఆపరేషన్) జరిగేందుకు అవసరమైన ఏర్పాట్లలో చొరవ చూపారు. సకాలంలో వైద్యసాయం అందడంతో విద్యార్థికి చికిత్స అందింది. సాధారణంగా ప్రజల నుంచి వచ్చే చిన్నచిన్న సమస్యలు సైతం కొన్నిసార్లు పరిష్కారానికి నోచుకోవడం కష్టమవుతున్న తరుణంలో, ఒక వాట్సాప్ సందేశానికి తక్షణమే స్పందించి విద్యార్థికి వైద్యసాయం అందేలా చొరవ తీసుకోవడం ఈ ఘటనలో ప్రత్యేకతను సంతరించుకుంది. ప్రజల సమస్యల పట్ల స్పందన, ఆపద సమయంలో అందించే సహకారం ఎంతటి ప్రాధాన్యత కలిగినవో ఈ సంఘటన తెలియజేస్తోంది. తమ కుమారుడి ఆరోగ్య పరిస్థితి విషయంలో ఆపద సమయంలో అండగా నిలిచి, అత్యవసర వైద్యసాయం అందేలా సహకరించిన రాష్ట్ర కాంగ్రెస్ అగ్రనేత డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్‌కు, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కి విద్యార్థి తల్లిదండ్రులు చెవుల నరేష్, భూలక్ష్మి దంపతులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఘటనపై పలువురు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు కూడా డాక్టర్ మట్టా దయానంద్ స్పందనను అభినందించారు.

ఒక్క సందేశం.. సకాలంలో స్పందన.. విద్యార్థికి అందిన వైద్యం! ఆపదలో ఉన్నవారికి అందించే సాయం మాటల్లో కాదు.. చేతల్లో చూపించాలనే విషయాన్ని ఈ ఘటన మరోసారి గుర్తుచేసింది.

గోదావరి రివర్ మారథాన్‌కు సంపూర్ణ సహకారం.

- ఐటీడీఏ పీవో బి. రాహుల్.





భద్రాచలం నవంబర్ 17 మన మీ వార్త: డిసెంబర్ 6న భద్రాచలంలో జరగనున్న "గోదావరి రివర్ మారథాన్ 2026" విజయవంతానికి ఐటీడీఏ తరపున సంపూర్ణ సహకారం అందిస్తామని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం తన ఛాంబర్ లో మారథాన్ నిర్వాహక సంస్థ సొసైటీ ఫర్ తెలంగాణ రన్నర్స్ ప్రతినిధులు ఐటీడీఏ కార్యాలయంలో పీవోను మర్యాదపూర్వకంగా కలిసి, కార్యక్రమ వివరాలకు సంబంధించిన వాల్పోస్టర్ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ పవిత్ర గోదావరి నది తీరాన జరిగే ఈ మార్థాన్ కేవలం రన్నర్లకే కాకుండా కుటుంబాలు, పిల్లలు యువత అందరూ పాల్గొనే ఒక వేడుక కావున మార్థాన్ పరుగులో కొత్త వారి కోసం ఐదు కిలోమీటర్ల విభాగం ఏర్పాటు చేశారని, దీనిని నడుస్తూ కూడా పూర్తి చేయవచ్చునని పిఓ తెలిపారు. అనంతరం గోదావరి రివర్ మార్థాన్ సంబంధించిన సొసైటీ నిర్వాహకులు పలు అంశాలను పిఓ దృష్టికి తీసుకువచ్చారు. ఐటీడీఏ ఉద్యోగులు, శిక్షణార్థులు, విద్యార్థులు మారథాన్‌లో పెద్ద సంఖ్యలో పాల్గొనేలా ప్రోత్సహించాలని, గిరిజనులు తయారు చేసే నాణ్యమైన ఉత్పత్తులను రన్నర్లకు అందించే రేస్ కిట్ గిఫ్ట్ ప్యాక్‌లో చేర్చడం ద్వారా గిరిజన ఉత్పత్తిదారులకు నేరుగా ఆదాయం లభిస్తుందని, రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చే పర్యాటకులకు గిరిజన మ్యూజియం, భద్రగిరి మార్ట్‌లను పరిచయం చేయడం జరుగుతుందని అన్నారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను ఎక్కువ మందికి చేరువ చేయాలనే లక్ష్యంతో ఇప్పటికే తమ ప్రచార కార్యక్రమాల్లో గిరిజన మ్యూజియం, భద్రగిరి మార్ట్‌లను ప్రముఖంగా ప్రచారం చేస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఐటీడీఏ సహకారంతో ఈ మారథాన్ భద్రాచలం ప్రాంత గిరిజనుల ప్రతిభకు, ఉత్పత్తులకు చక్కని వేదికగా నిలుస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. అందుకు పిఓ సానుకూలంగా స్పందించి వారిని ప్రత్యేకంగా అభినందించారు.

గోదావరి రివర్ మార్థాన్ నవంబర్ 22 తో రిజిస్ట్రేషన్లు ముగుస్తాయని, గడువు పొడిగింపు ఉండదని, డిసెంబర్ ఆరవ తేదీ భద్రాచలం పట్టణంలోని హరిత హోటల్ సమీపము నుండి 05 కిలోమీటర్లు, 10 కిలోమీటర్లు, 21 కిలోమీటర్లు ఆఫ్ మార్థాన్ ఉంటుందని, 42 కిలోమీటర్లు ఫుల్ మార్తాన్ ఉంటుందని, మార్థాన్ లో పాల్గొనే ప్రతి ఒక్కరికి టీ షర్ట్ మెడల్ అల్పాహారం ఫోటోలు గిఫ్ట్ బ్యాగులు అందించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. రిజిస్ట్రేషన్ వివరాలకు:ఫ్ట్రజూం//స్త్రశీఝుఝుతీఅతీఅఙవతీఝుతీఫ్ఫ్ట్రశీఅ.ఎశీఏ/ వెబ్ సైట్ ను సంప్రదించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, మార్థాన్ సొసైటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

15 ఏళ్ల ట్రాఫిక్ సమస్యకు తెర..
రైల్వే భూముల అప్పగింత పూర్తి



కొత్తగూడెం : పట్టణ ప్రజలను ఏళ్లుగా వేధిస్తున్న ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కీలక ముందడుగు పడింది. కొత్తగూడెం రైల్వే స్టేషన్ నుంచి హేమచంద్రాపురం వెళ్లే ప్రధాన రహదారి విస్తరణకు అవసరమైన రైల్వే భూములను రెవెన్యూ శాఖకు అప్పగించే ప్రక్రియ పూర్తయింది. సుమారు 15 నుంచి 16 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్య పరిష్కారానికి ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోగా, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సమన్వయ సహకారం అందించారు. మంగళవారం రైల్వే స్టేషన్ వద్ద ఎంపీ సమక్షంలో భూముల అప్పగింత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. కొత్తగూడెం పర్యటనకు వచ్చిన సమయంలో స్థానికులు హేమచంద్రాపురం రోడ్డు విస్తరణ సమస్యను తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. అప్పటి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సహకారంతో భూముల సర్వే, మార్కెట్ విలువ నిర్ధారణ, ప్రతిపాదనల రూపకల్పన చేపట్టినట్లు వివరించారు. దక్షిణ మధ్య రైల్వే ఉన్నతాధికారులతో చర్చలు జరిపి భూముల మార్పిడికి అంగీకారం సాధించినట్లు పేర్కొన్నారు. భూముల మార్పిడిలో భాగంగా కొత్తగూడెంలో రైల్వే శాఖకు చెందిన సుమారు 5,500 చదరపు గజాల భూమిని రోడ్డు విస్తరణ కోసం రెవెన్యూ శాఖకు అప్పగిస్తున్నట్లు తెలిపారు. దీనికి ప్రతిగా ఖమ్మం పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన సుమారు 4,500 చదరపు గజాల భూమిని రైల్వే శాఖకు కేటాయించనున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ సహకారంతో ప్రభుత్వ అనుమతులు, భూముల మార్పిడి ప్రక్రియ ముందుకు సాగిందన్నారు. మేయర్ మూడ్ గణేష్ మాట్లాడుతూ.. హేమచంద్రాపురం రోడ్డు విస్తరణ పట్టణ ప్రజల చిరకాల ఆకాంక్ష అని పేర్కొన్నారు. భూముల సమస్య పరిష్కారమైన నేపథ్యంలో త్వరలో రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇప్పటికే సుమారు కోటి రూపాయలతో సెంట్రల్ లైటింగ్ పనులు చేపట్టినట్లు వివరించారు. కొత్తగూడెం పట్టణంలో రైల్వే లైన్‌కు ఈ వైపున ఉన్న ఐదు ప్రధాన రహదారులను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. సూర్య ప్యాలెస్ నుంచి ఎస్పీ కార్యాలయం వరకు, గణేష్ టెంపుల్ నుంచి ప్రగతి వన్ నగర్ వరకు రహదారుల విస్తరణ, ఆధునిక లైటింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. పట్టణాన్ని మెరుగైన మౌలిక సదుపాయాలతో ఆధునిక వ్యాపార కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ పేరును కొత్తగూడెంగా మార్చేందుకు కూడా ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, కొత్తగూడెం ఆర్డీఓ మధు, తహసీల్దార్ పుల్లయ్య, రైల్వే రీజినల్ ఇంజనీర్ శశాంక్, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ప్రసన్న కుమారి, సీపీఐ నాయకులు సబీర్ పాషా, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

మండలాలలో పెండింగ్ లో ఉన్న రెవెన్యూ కు సంబంధించిన పనులు త్వరితగతిన పూర్తి చేయండి.

తహసిల్దార్లకు ఆదేశాలు జారీచేసిన భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ.



భద్రాచలం నవంబర్ 17 మన మీ వార్త: భద్రాచలం డివిజన్ పరిధిలోని మండలాల లోని రెవెన్యూ గ్రామాల పరిధిలో ప్రజలకు రైతులకు సంబంధించిన భూరి సర్వే పెండింగ్ పనులు ఎటువంటి పొరపాట్లు లేకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రతిపాదనలు సమర్పించాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ సంబంధిత తాసిల్దారులకు ఆదేశించారు. మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయం లోని తన ఛాంబర్ లో డివిజన్ పరిధిలోని మండలాల తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే, మరియు మండల సర్వేయర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలాల్లో జరుగుతున్న భూసేకరణ ప్రాజెక్టులు, పునఃసర్వే పనులు,అన్ని మీసేవా సర్టిఫికెట్లు, భూభారతి దరఖాస్తులు, ఎన్ఓసీలు, లైసెన్సులు, ఫారం (కె) లకు సంబంధించిన పనులు సాధ్యమైనంత తొందరగా పరిష్కరించాలని, కార్యాలయానికి వచ్చే ప్రజలకు వారికి సంబంధించిన ఎటువంటి సర్టిఫికెట్లు అయినా జాప్యం చేయకుండా సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇప్పటివరకు కార్యాలయాలలో ప్రజలు అందించిన దరఖాస్తులు ఎంతవరకు పరిష్కారం అయ్యాయి మిగిలిన దరఖాస్తులు మరియు ఇతర కారణాల చేత పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను సంబంధిత దారునికి తెలియజేసి దానికి సంబంధించిన డాక్యుమెంట్లను తెప్పించుకొని పూర్తయ్యేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఏ ఓ భగవాన్ రెడ్డి భద్రాచలం తహసిల్దార్ రవికుమార్ మరియు డివిజన్ లోని మండలాల తహసిల్దారులు డిప్యూటీ తాసిల్దారులు సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

ముధోల్‌లో బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు..

హైదరాబాద్ : ముధోల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి భారీ బలం చేకూరింది. వివిధ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో, పార్టీ సీనియర్ నాయకురాలు రమాదేవి ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. బీఆర్ఎస్ లో చేరిన వారిలో పదికొండు మంది సర్పంచులు నలుగురు ఉప సర్పంచులు వున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

కాంగ్రెస్ హామీలను చెత్తబుట్టలో వేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

వికారాబాద్

పట్టణ కేంద్రంలోని బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మెన్యూ పోస్టో విడుదల చేసి 3 సంవత్సరాలు పూర్తి చేసి నప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు 420 హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను మధ్యపెట్టి ప్రజలకు కావలసిన ఏ ఒక్క హామీ కూడా అమలుచేయకుండా తెలంగాణ ప్రజలకు కావలసిన పథకాలు కానీ రైతు బంధు, కళ్యాణ లక్ష్మి, పెన్షన్లు, ఇలా ఎన్నో అడ్డగోలు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు 3 సంవత్సరాలు పూర్తి చేసుకొని ఒక్క పనికూడా చేయకుండా ఇప్పటికీ బి ఆర్ ఎస్ హయంలో చేసిన అభివృద్ధి పనులే కనిపిస్తున్నాయని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. వికారాబాద్ సొంత జిల్లా కేంద్రంనుండి సీఎం, స్పీకర్ ఉండి కూడా ఎలాంటి అభివృద్ధి చేయకపోవడం సిగ్గుచేటు అని తెలిపారు. మళ్ళీ మీరు ప్రజల దగ్గరకు ఎలా వెళ్ళి ఓట్లు అడుగుతారు మీ కాంగ్రెస్ పార్టీ నాయకులను గ్రామాల్లోకి రానిచే పరిస్థితి లేదంటున్నారు.

రూఫ్ పున: ప్రారంభం పథకం అమలు

హైదరాబాద్ : గతంలో వివిధ కారణాలతో మధ్యలోనే ఆగిపోయిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం 'రూఫ్ పునఃప్రారంభం' అనే ప్రత్యేక పథకాన్ని తీసుకొచ్చింది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భాగంగా చేపట్టిన ఈ పథకం కింద అర్హులైన లబ్ధిదారులను గుర్తించేందుకు గెజిటెడ్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహిస్తున్నారు.రాష్ట్రంలో 2006 నుంచి 2013 మధ్య మంజూరైన పాత ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకాల కింద సుమారు 4.52 లక్షల ఇళ్లు వివిధ దశల్లో నిలిచిపోయినట్లు అధికారులు గతంలోనే గుర్తించారు. అలాగే, 2023లో గృహలక్ష్మి పథకం కింద ప్రారంభమైన మరో 9,741 ఇళ్ల పనులు కూడా మధ్యలోనే ఆగిపోయాయి. ప్రస్తుతం వీటిలో చాలా ఇళ్లు పునాదులు, గోడల దశలో ఉండగా, మరికొన్నింటికి రేకులు లేదా రాతి పలకలతో తాత్కాలిక పైకప్పులు వేసుకున్నారు.ఇలాంటి ఇళ్లకు ఇందిరమ్మ ఇళ్ల రెండో విడతలో భాగంగా శాశ్వత శ్లాబ్ వేసుకుని నిర్మాణం పూర్తి చేసుకునేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఇందుకోసం గ్రేటర్ హైదరాబాద్ మినహా రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి 500 చొప్పున మొత్తం 48,590 ఇళ్లను మంజూరు చేయాలని నిర్ణయించి, రూ. 1,400 కోట్ల నిధులను కేటాయించింది. ఈ పథకం కింద ఎంపికైన ప్రతి లబ్ధిదారుడికి రూ. 2 లక్షల ఆర్థిక సహాయం అందనుంది.రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 48 వేల మంది లబ్ధిదారులను గుర్తించాల్సి ఉండగా, ఇప్పటి వరకు అధికారులు 24,298 ఇళ్ల వద్దకు వెళ్లి సర్వే పూర్తి చేశారు. ఇందులో 6,198 మందిని అర్హులుగా తేల్చి జాబితాను సిద్ధం చేశారు. మిగిలిన దరఖాస్తులు అనుమతుల కోసం వివిధ దశల్లో ఉన్నాయి. భద్రాద్రి కొత్తగూడెం, జోగులాంబ గద్వాల, వికారాబాద్, మెదక్, వరంగల్ జిల్లాల్లో లబ్ధిదారులు అధిక సంఖ్యలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. సూర్యాపేట, సంగారెడ్డి, పెద్దపల్లి, జనగామ జిల్లాల్లో ఇప్పటివరకు లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియ కొలిక్కి రాలేదు.

అవినీతికి పాల్పడితే వేటే..

పోలీసు సిబ్బందికి కొత్త సీపీ మహేశ్ భగవత్ స్ట్రాంగ్ వార్నింగ్

హైదరాబాద్ : హైదరాబాద్ నూతన పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన మహేశ్ మురళీధర్ భగవత్, పోలీస్ శాఖలో ప్రక్షాళనకు నడుం బిగించారు. అవినీతి, అక్రమాలకు పాల్పడే సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని గట్టి హెచ్చరికలు జారీ చేశారు. శాఖాపరమైన చర్యలతో పాటు, నేరం తీవ్రతను బట్టి క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ఇటీవల కొందరు పోలీసు అధికారులు లంచం, బెదిరింపుల కేసుల్లో చిక్కుకున్న నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.అవినీతి, అక్రమ నిర్బంధాలు, భూవివాదాలు వంటి సివిల్ అంశాలలో పోలీసుల జోక్యంపై 'జీరో టాలరెన్స్' విధానాన్ని అనుసరిస్తామని మహేశ్ భగవత్ తెలిపారు. తమ స్పెషల్ బ్రాంచ్ బృందాలు ఇలాంటి కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచుతాయని చెప్పారు. ఎవరైనా అధికారి తప్పుగా ప్రవర్తిస్తే, బాధితులు నేరుగా జోనల్ హెడ్స్‌కు ఫిర్యాదు చేయవచ్చని, ఆరోపణలు రుజువైతే సంబంధిత అధికారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

బిజినెస్

ఎంతపెద్ద హీరోలోనైనా లోపాలుంటాయ్.. జెన్సన్ హువాంగ్‌కు మద్దతుగా శామ్ ఆల్ట్‌మన్..!



ఎన్విడియా మాజీ సీఈవో జెన్సన్ హువాంగ్ తాను హీరోలా భావిస్తానని ఓపెన్ ఏఐ సీఈఓ శామ్ ఆల్ట్‌మన్ చెప్పారు. అయితే ఎంతపెద్ద హీరోలో అయినా లోపాలు ఉంటాయని ఆయన వ్యాఖ్యానించారు. కాగా ఎన్విడియా సీఈవోగా జెన్సన్ హువాంగ్‌ను తిరిగి బాధ్యతల్లోకి తీసుకోవాలని ఇప్పటికే సిలికాన్ వ్యాలీలో కీలకమైన టెక్ ఎగ్జిక్యూటివ్‌లు కంపెనీ బోర్డుపై ఒత్తిడి తీసుకువస్తున్నారు. ఈ క్రమంలో ఓపెన్ ఏఐ సీఈఓ శామ్ ఆల్ట్‌మన్ కూడా జెన్సన్‌కు మద్దతుగా మాట్లాడటం గమనించవలసిన విషయం. జెన్సన్ లేకుండా ఏఐ విప్లవాన్ని, ఎన్విడియాను ఊహించుకోవడం కష్టమేనని శామ్ ఆల్ట్‌మన్ పేర్కొన్నారు. అయితే జెన్సన్‌ను తిరిగి సంస్థలోకి తీసుకురావాలా వద్దా..? అనే విషయం చెప్పడానికి తనకు తగినంత పరిజ్ఞానం లేదని ఆయన వ్యాఖ్యానించారు. 2023లో ఓపెన్‌ఏఐ నుంచి తనను కొద్దికాలంపాటు తొలగించడాన్ని గుర్తు చేసుకుంటూ.. ఇలాంటి పరిస్థితిపై తనకు వ్యక్తిగతంగా సానుభూతి ఉందని తెలిపారు. ఆ ఘటన జరిగి ఎంతో కాలమైనా నాటి పరిస్థితులు ఎలా ఉండేవో తనకు ఇప్పటికీ గుర్తుందని చెప్పారు. నాడు పలు కారణాలు చూపి ఓపెన్ ఏఐ బోర్డు శామ్ ఆల్ట్‌మన్‌ను తొలగించింది. అయితే సిబ్బంది, పెట్టుబడిదారులు ఆల్ట్‌మన్‌కు మద్దతుగా నిలవడంతో కొద్ది రోజులకే తిరిగి సంస్థలోకి తీసుకున్నారు. కాగా, జెన్సన్‌కు మద్దతిచ్చిన టెక్ దిగ్గజాలలో స్పేస్‌ఎక్స్ సీఈఓ ఎలాన్ మస్క్, ఎపిక్ గేమ్స్ సీఈఓ టిమ్ స్వీనీ, యూట్యూబ్ సహ వ్యవస్థాపకుడు స్టీవ్ చెన్ ఉన్నారు. ఎన్విడియాలోని పలువురు ఉద్యోగులు, వాటాదారులు కూడా జెన్సన్‌ను తిరిగి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

మహీంద్రా ఎలక్ట్రిక్ కారు సరికొత్త రికార్డ్.. భారత్ ఎన్‌క్యాప్ క్రాష్ టెస్టుల్లో 5-స్టార్ రేటింగ్



ప్రముఖ దేశీయ వాహన తయారీ సంస్థ మహీంద్రా నుంచి వచ్చిన సరికొత్త ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ 'ఎక్స్‌ఈవీ 9ఎస్' భద్రతలో సరికొత్త మైలురాయిని అందుకుంది. భారత్ ఎన్‌క్యాప్ (బీఎన్‌సీఏపీ) నిర్వహించిన క్రాష్ టెస్టుల్లో ఈ ఏడు సీట్ల ఈవీ పూర్తి 5-స్టార్ సేఫ్టీ రేటింగ్‌ను కైవసం చేసుకుంది. ఈ రేటింగ్ ఎక్స్‌ఈవీ 9ఎస్ అన్ని వేరియంట్లకు వర్తిస్తుందని మహీంద్రా స్పష్టం చేసింది. భారత్ ఎన్‌క్యాప్ పరీక్షల్లో పెద్దల రక్షణ విభాగంలో 32 పాయింట్లకు గాను 31.15 పాయింట్లు, పిల్లల రక్షణ విభాగంలో 49 పాయింట్లకు గాను 45 పాయింట్లను ఈ కారు సాధించింది. ఫ్రంటల్ డిఫార్మబుల్ బారియర్ టెస్టులో డ్రైవర్ తల, మెడ, ఛాతీ, తొడలు, పాదాలకు 'గుడ్' ప్రొటెక్షన్ లభించింది. సహ ప్రయాణికుడి శరీర భాగాలకు కూడా అత్యుత్తమ రక్షణ లభించగా, ఛాతీ భాగానికి 'అడిక్వేట్' రేటింగ్ వచ్చింది. అలాగే సైడ్ ఇంపాక్ట్, సైడ్ పోల్ ఇంపాక్ట్ టెస్టుల్లోనూ అన్ని శరీర భాగాలకు పూర్తిస్థాయిలో 'గుడ్' రేటింగ్‌ను దక్కించుకుని దృఢత్వాన్ని నిరూపించుకుంది. ప్రయాణికుల భద్రత కోసం ఇందులో మల్టిపుల్ ఎయిర్‌బ్యాగులు, ఈబీడీతో కూడిన ఏబీఎస్, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్, 360-డిగ్రీల కెమెరా, టైర్ ప్రెజర్ మానిటరింగ్ సిస్టమ్, ఐసోఫిక్స్ మౌంట్స్ వంటి ఫీచర్లు ఉన్నాయి. హైయర్ వేరియంట్లలో అడాప్టివ్ క్రూజ్ కంట్రోల్, లేన్ కీపింగ్ అసిస్ట్, ఆటోమేటిక్ ఎమర్జెన్సీ బ్రేకింగ్ వంటి అధునాతన అడాస్ ఫీచర్లు లభిస్తాయి. ఈ ఈవీ 59ఎఐహెచ్, 70ఎఐహెచ్, 79ఎఐహెచ్ బ్యాటరీ ప్యాక్ ఆప్షన్లతో అందుబాటులో ఉంది. పూర్తి ఛార్జింగ్‌పై గరిష్ఠంగా 679 కిలోమీటర్ల వరకు ప్రయాణించే సామర్థ్యం కలిగి ఉంది.

ఏ నెల సంపాదన ఆ నెలలోనే నీళ్లలా కరిగిపోతున్నదా

ఈ మనీ సేవింగ్ టిప్స్ మీ కోసమే..!



మనిషి సంతోషంగా జీవించాలంటే బతకడానికి కావాల్సిన కనీస అవసరాలు తీర్చుకోగలగాలి. ఆ అవసరాలన్నీ డబ్బుతో ముడిపడి ఉంటాయి. అందుకే ప్రతి ఒక్కరు అవకాశాలు, వనరులను బట్టి తమతమ స్థాయిలో డబ్బు సంపాదించే ప్రయత్నం చేస్తుంటారు. అయితే సంపాదించిన డబ్బును ఎలా పొదుపు చేయాలనేది చాలామందికి తెలియదు. అందుకే అతిగా ఖర్చు చేస్తారు. అలా అనవసరపు ఖర్చు చేయడంవల్ల చేతిలో డబ్బు నిలువదు. అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు చేతిలో డబ్బులు లేకపోతే అవస్థలు పడాల్సి వస్తుంది. అలాంటి అవస్థలు తప్పాలంటే సంపాదించిన దానిలో నెలకు కనీసం 1% నుంచి 5% అయినా సేవ్ చేయాలని నిపుణులు చెబుతున్నారు. మరి మనీని ఎలా పొదుపు చేసుకోవాలో ఇప్పుడు చూద్దాం..!

కార్డుల వాడకం తగ్గాలి

ఈ రోజుల్లో డెబిట్, క్రెడిట్ కార్డులు, ఫోన్ పే, గూగుల్ పే లాంటి ఆన్‌లైన్ చెల్లింపులు పెరుగుతున్నాయి. చాలామంది నగదుకు బదులుగా వాటినే ఉపయోగించేందుకు ఇష్టపడుతున్నారు. అయితే కార్డులను ఉపయోగించడంవల్ల మీరు సాధారణం కంటే ఎక్కువ డబ్బును ఖర్చు చేస్తారని నిపుణులు అంటున్నారు. ఎందుకంటే మీ కార్డులో నుంచి ఎంత డబ్బు బయటకు వెళ్తుందో పట్టించుకోరని, అతిగా ఖర్చు చేసి తిరిగి చెల్లించాల్సి వచ్చినప్పుడు బాధపడాల్సి వస్తుందని చెబుతున్నారు. కాబట్టి కార్డులకు బదులుగా నగదును ఖర్చులకు వాడితే భయంతో తక్కువ ఖర్చు చేస్తారని అంటున్నారు. దాంతో డబ్బు సేవ్ అవుతుందని చెబుతున్నారు.

అనవసరపు కొనుగోళ్లు వద్దు

చాలామంది ఉపయోగం లేని వస్తువులు కొనడమో.. లేక అవసరం లేని వాటికి అనవసరంగా డబ్బు ఖర్చు చెయ్యడమో చేస్తుంటారు. ఇలా అదనపు వస్తువులకు చేసే ఖర్చు తగ్గించుకోవడానికి ప్రయత్నించాలి. వీలైతే వారం రోజుల్లో ఒక రోజు జీరో ఖర్చు రోజుగా పెట్టుకోండి. ఆ రోజు మాత్రం ఎలాంటి ఖర్చు చెయ్యకుండా డబ్బును సేవ్ చెయ్యండి. ప్రతి వారం మీ ఖర్చును తగ్గించుకోవడానికి ఇది ఒక మంచి మార్గంగా పని చేస్తుందని అంటున్నారు నిపుణులు.

మితంగా పార్టీలు, విహార యాత్రలు

కొందరు ఏ అవకాశం వచ్చినా పార్టీలు, విహార యాత్రలంటూ డబ్బులు ఖర్చు పెట్టేస్తుంటారు. అలా కాకుండా ఇంట్లోనే సరదాగా ఫ్రెండ్స్‌తో ఎంజాయ్ చెయ్యండి. దాంతో డబ్బు కూడా చాలా సేవ్ అవుతుంది. ఇక ఈ రోజుల్లో అందరూ సొంత వాహనాలపైనే ఎక్కువగా ట్రావెలింగ్ చేస్తున్నారు. అయితే ఎక్కువ దూరం వెళ్లాల్సి వచ్చినప్పుడు మీరు కారు లేదా బైక్‌ను ఉపయోగించడం కంటే ప్రజా రవాణాను ఉపయోగిస్తే ఎంతో కొంత ఆదా అవుతుంది. అలాగే లాంగ్ జర్నీస్‌లో బయట ఫుడ్ తినడం కంటే మీ కోసం, మీ పిల్లల కోసం ఇంట్లో తయారు చేసిన ఆహారాన్ని ప్యాక్ చేయండి. డబ్బు సేవింగ్‌తోపాటు ఆరోగ్యానికి కూడా హాని ఉండదు.

పాత వస్తువులను వదిలించుకోండి

చాలామంది ఇళ్లల్లో అవసరం లేని వస్తువులు ఉంటాయి. వాటిని స్టోర్ రూమ్‌లో వేసి చేతులు దులుపుకుంటారు. కానీ అలాంటి అనవసరపు వస్తువులు ఇంట్లో ఉంటే అమ్మేయడం మంచిది. ఎందుకంటే అవసరం లేని వస్తువులు ఇంట్లో ఉంటే ఇళ్లు ఇరుకుగా అనిపిస్తుంది. ఎటు చూసినా వస్తువులే కనిపించడంవల్ల మనసుకు కూడా చికాకుగా ఉంటుంది. కాబట్టి అలాంటి వస్తువులను వెంటనే అమ్మేయాలి. ఈ రోజుల్లో ఇంటర్నెట్‌లో వస్తువులను విక్రయించడం గతంలో కంటే సులభం. ఏదైనా పాత వస్తువు ప్లేస్‌లో కొత్తది కొనాలనుకున్నప్పుడు.. పాతదాన్ని రీప్లేస్ చేసుకుంటే డబ్బు ఆదా అవుతోంది.

బాటిల్ వాటర్

మరో ముఖ్యమైన విషయం బాటిల్ వాటర్. ఈ విషయంలో చాలామంది అనుకోకుండానే ఎక్కువ మొత్తం ఖర్చు చేస్తారు. రోజుకు రూ.20 మాత్రమే కదా అని నీళ్లు కొనుక్కొస్తుంటారు. కానీ నెలకు లెక్క చూస్తే పెద్ద మొత్తమే ఖర్చవుతుంది. అలా కాకుండా ట్యాప్ వాటర్ తాగితే మనీ సేవ్ అవుతుంది. ఒకవేళ టాప్ వాటర్ తాగేందుకు మీరు ఇష్టపడనట్లయితే మీ వంటగదిలో వాటర్ ఫిల్టర్ పెట్టించుకోండి. ఇది కాస్త పెద్ద పెట్టుబడే అయినప్పటికీ.. రోజూ బాటిల్ వాటర్ కొనుగోలుతో పోల్చుకుంటే దీర్ఘకాలికంగా పొదుపే అవుతుంది.

రిచార్జ్ ప్లాన్స్

ఈ రోజుల్లో చాలామంది బడ్జెట్‌కు మించిన ప్లాన్‌ని ఎంచుకుంటారు. మీరు మీ ఫోన్‌ను ఎలా ఉపయోగిస్తున్నారో బాగా పరిశీలించండి. మీ అవసరాలకు అనుగుణంగా ఉత్తమమైన ప్లాన్‌లను ఉపయోగించుకోండి. ఎందుకంటే ఎక్కువ డేటాను ఉపయోగించనప్పటికీ రిచార్జ్ ప్లాన్ మాత్రం భారీగా చేసుకుంటారు. అలాగే ఇంట్లో ఉండే టీవీ రిచార్జ్ ప్లానింగ్‌లోనూ అలాంటి తప్పులే చేస్తే సరిదిద్దుకోండి. టీవీ ప్లాన్‌లో మీకు ఉన్న అన్ని ఛానెల్‌లు నిజంగా అవసరమా అనేది కూడా ఆలోచించండి. అలా మీరు చూసే చానెల్స్‌కు మాత్రమే రిచార్జ్ చేయించుకుంటే ఖర్చు కొంతైనా తగ్గుతుంది.

ఐపీఎల్ కు గుడ్ బై చెప్పిన ధోనీ.. ఇది కూడా కూల్ గా చెప్పేశాడు!

ఐపీఎల్ నుంచి ఆటగాడిగా తప్పుకున్న ఎంఎస్ ధోనీ
సీఎస్‌కే మెంటార్‌గా సరికొత్త బాధ్యతలు
రిలీజ్ లిస్టులో తన పేరు చేర్చండంటూ ధోనీ వ్యాఖ్య
ధోనీ లేని సీఎస్‌కేను ఊహించలేమన్న శ్రీనివాసన్
ఐదు ఐపీఎల్ ట్రోఫీలు అందించిన రికార్డు కెప్టెన్



క్రికెట్ ప్రపంచంలో ఒక అద్భుత శకం ముగిసింది. భారత మాజీ సారథి, చెన్నై సూపర్ కింగ్స్ దిగ్గజ ఆటగాడు మహేంద్ర సింగ్ ధోనీ ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)కు వీడ్కోలు పలికాడు. ఆటగాడిగా మైదానాన్ని వీడినప్పటికీ, సీఎస్‌కేతో అతడి అనుబంధం కొనసాగనుంది. ఐపీఎల్ 2027 సీజన్ నుంచి ధోనీ చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు 'టీమ్ మెంటార్'గా సరికొత్త బాధ్యతలు నిర్వర్తించనున్నాడు. ధోనీ తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని ఎలా తెలియజేశాడో సీఎస్‌కే యజమాని రూపా గురునాథ్ ఒక ప్రత్యేక వీడియో ద్వారా పంచుకున్నారు. వచ్చే సీజన్ కోసం ఆటగాళ్ల విడుదల (రిలీజెస్), వ్యూహాలపై శనివారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఈ పరిణామం చోటుచేసుకుంది. సీఎస్‌కే ఎండీ కాశీ విశ్వనాథన్ విడుదల చేయాల్సిన ఆటగాళ్ల జాబితాను చదువుతుండగా, ధోనీ చాలా నిశ్శబ్దంగా స్పందిస్తూ.. "బహుశా ఆ జాబితాలో నా పేరు కూడా చేరిస్తే మంచిదేమో" అని అన్నాడని రూపా గురునాథ్ వెల్లడించారు. ఆ మాట విన్న వెంటనే తామంతా తీవ్ర భావోద్వేగానికి గురయ్యామని, జట్టుకు 200 శాతం న్యాయం చేయలేనప్పుడు మైదానంలో కొనసాగడం ధోనీ నైజం కాదని ఆమె పేర్కొన్నారు. ఇకపై ధోనీ మెరుపు స్టంపింగ్స్, హెలికాప్టర్ షాట్లు మైదానంలో కనిపించవనే నిజాన్ని జీర్ణించుకోవడం కష్టంగా ఉందని, అయితే కొత్త తరం ఆటగాళ్లకు మార్గదర్శనం చేసేందుకు మెంటార్‌గా ఆయన రాకను స్వాగతిస్తున్నామని చెప్పారు. సీఎస్‌కే అధినేత ఎన్ శ్రీనివాసన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ధోనీ గొప్పతనాన్ని కొనియాడారు. "ధోనీ లేని సీఎస్‌కేను ఊహించలేము. దాదాపు రెండు దశాబ్దాలుగా మేము కలిసి ఎదిగాం. 2008 ఐపీఎల్ వేలంలో ధోనీని కెప్టెన్‌గా ఎంపిక చేయడమే మా జీవితంలో తీసుకున్న అత్యుత్తమ నిర్ణయం. ట్రోఫీల కోసం మాత్రమే కాదు, అతడి వ్యక్తిత్వం పరంగా చూసినా ఆ నిర్ణయం చాలా గొప్పది. చెన్నై సూపర్ కింగ్స్ ఎప్పటికీ అతడి సొంత ఇల్లే" అని శ్రీనివాసన్ స్పష్టం చేశారు. సీఎస్‌కే మేనేజింగ్ డైరెక్టర్ కేఎస్ విశ్వనాథన్ సైతం ధోనీ సేవలను గుర్తు చేసుకున్నారు. చెన్నై నగరంతో, అభిమానులతో ధోనీ విడదీయరాని బంధాన్ని ఏర్పరచుకున్నాడని తెలిపారు. ట్రోఫీలు గెలవడమే కాకుండా, వాటిని గెలిచిన విధానమే ధోనీ వారసత్వాన్ని ఉన్నతంగా నిలబెట్టిందని, మెంటార్‌గా అతడు ఇచ్చే సలహాలు భవిష్యత్ తరానికి ఎంతో విలువైనవని పేర్కొన్నారు. ఐపీఎల్ చరిత్రలో అత్యంత విజయవంతమైన కెప్టెన్లలో ఒకడైన ధోనీ, సీఎస్‌కేను ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలబెట్టడంతో పాటు రెండు ఛాంపియన్స్ లీగ్ టీ20 టైటిళ్లను అందించాడు. చెన్నై తరఫున అత్యధికంగా 272 మ్యాచ్‌లు ఆడిన ధోనీ, 5,314 పరుగులతో జట్టులో రెండో అత్యధిక స్కోరర్‌గా నిలిచాడు. ఉత్కంఠ సమయాల్లో ప్రశాంతంగా మ్యాచ్‌లను ముగించడం, అనూహ్య ఫీల్డింగ్ మార్పులతో ఫలితాలను మార్చేయడం అతడి ప్రత్యేకత. ఇప్పుడు ఆటగాడి పాత్ర నుంచి గురువు పాత్రలోకి అడుగుపెడుతున్న ధోనీ సరికొత్త ఇన్నింగ్స్‌ను చూసేందుకు అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



అశ్విన్ విశ్లేషణ అక్షరాలా నిజమైంది.. ధోనీ రిటైర్మెంట్‌పై మాజీ స్పిన్నర్ ఊహించినట్లే జరిగింది!

క్రికెట్ మైదానంలో వ్యూహాలను ముందుగానే పసిగట్టడంలో రవిచంద్రన్ అశ్విన్‌కు తిరుగులేదు. పిచ్‌పై బంతి ఎలా తిరుగుతుందో లెక్కలేసే ఈ స్పిన్ మాంత్రికుడు, చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్కే) అంతర్గత ఆలోచనలను కూడా అంతే కచ్చితంగా అంచనా వేసి అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఆటగాడిగా మహేంద్ర సింగ్ ధోనీ తప్పుకోవడం జట్టుకు మంచిదని అశ్విన్ విశ్లేషించిన కొద్దిసేపటికే, ధోనీ ఆటగాడిగా రిటైర్మెంట్ ప్రకటన వెలువడడం క్రికెట్ ప్రపంచంలో హాట్ టాపిక్‌గా మారింది. ఐపీఎల్ 2027 రిటెన్షన్ గడువు ముగుస్తున్న కీలక సమయంలో తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా అశ్విన్ ఒక ఆసక్తికర చర్చను లేవనెత్తాడు. ఒకవేళ ధోనీ వచ్చే సీజన్ ఆడకూడదని భావిస్తే, అతడిని ప్లేయర్‌గా రిలీజ్ చేసి మెంటార్ లేదా కోచ్ బాధ్యతలు అప్పగించాలని సూచించాడు.

స్పోర్ట్స్

కెప్టెన్‌గా హెన్రిచ్ క్లాసెన్.. ప్రకటన విడుదల



సౌతాఫ్రికా పవర్ హిట్టర్ హెన్రిచ్ క్లాసెన్ మరో టీ20 లీగ్‌లో భాగం కానున్నాడు. ఈ ఏడాది అతడు ఇంటర్నేషనల్ లీగ్ టీ20లో అడుగుపెడుతున్నాడు. ఈ క్రమంలో వేలానికి ముందుగానే గల్ఫ్ జెయింట్స్ క్లాసెన్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. ఎంఐ20 సీజన్ 2026లో తమ జట్టుకు హెన్రిచ్ క్లాసెప్ కెప్టెన్‌గా వ్యవహరిస్తాడని మంగళవారం గల్ఫ్ జెయింట్స్ అధికారిక ప్రకటన విడుదల చేసింది. కాగా ఈ లీగ్‌లో క్లాసెన్ సారథిగా అరంగేట్రం చేయడం పట్ల అభిమానులు ఖుషీ అవుతున్నారు. కాగా ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ పవర్ హిట్టర్‌గా క్లాసెన్ దూసుకుపోతున్నాడు. వివిధ లీగ్‌లలో తన బ్యాటింగ్ నైపుణ్యాలతో విధ్వంసకర ఆటగాడిగా పేరు తెచ్చుకున్న.. క్లాసెన్‌కు కెప్టెన్‌గా మాత్రం చెత్త రికార్డు ఉంది.

చెత్త రికార్డు.. అయినా

అమెరికా వేదికగా మేజర్ క్రికెట్ లీగ్‌లో 2024, 2025 సీజన్లలో సీటెల్ ఓర్కాస్ కెప్టెన్‌గా క్లాసెన్ పనిచేశాడు. అతడి సారథ్యంలో ఈ రెండు ఎడిషన్లలో సీటెల్ జట్టు పన్నెండు మ్యాచ్‌లు ఆడి పదకొండు ఓడిపోయి.. ఒకే ఒక్క మ్యాచ్ గెలిచింది. గతేడాది పాయింట్ల పట్టికలో అట్టడుగున నిలిచింది. ఈ క్రమంలో జట్టు వైఫల్యాలకు బాధ్యత వహిస్తూ.. 2025 సీజన్ మధ్యలోనే క్లాసెన్ కెప్టెన్ పదవికి రాజీనామా చేశాడు. బ్యాటింగ్‌పై దృష్టి పెట్టే క్రమంలో అతడు ఈ నిర్ణయం తీసుకోగా.. జింబాబ్వే దిగ్గజం సికందర్ రజా జట్టును ముందుకు నడిపించాడు.

క్లాసెన్‌పై నమ్మకం

కెప్టెన్‌గా క్లాసెన్‌కు మంచి రికార్డు లేకపోయినప్పటికీ గల్ఫ్ జెయింట్స్‌పై అతడిపై నమ్మకంతో సారథ్య బాధ్యతలు అప్పగించడం విశేషం. పవర్ హిట్టర్‌గా అతడి బ్యాటింగ్ నైపుణ్యాలు జట్టుకు కొత్త ఊపిరిలూదడం ఖాయం. కాగా ఇప్పటి వరకు టీ20 ఫార్మాట్లో ఈ సౌతాఫ్రికా స్టార్ మొత్తంగా 6900 పరుగులు పూర్తి చేసుకున్నాడు. ఇక నవంబరు 21- డిసెంబరు 20 మధ్య ఎంఐ20- 2026 టోర్నీకి షెడ్యూల్ ఖరారైంది. డీజెర్ట్ వైపర్స్, ఎంఐ ఎమిరేట్స్, షార్జా వారియర్స్, గల్ఫ్ జెయింట్స్, దుబాయ్ క్యాపిటల్స్, అబుదాబి నైట్ రైడర్స్ టైటిల్ కోసం బరిలో నిలిచాయి.